# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా

ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com



**సంపాదక వర్గము**

మిస్. పి. ఇందిరాదేవి

డా॥ యమ్. స్వర్ణముఖి

సి.వి. రమణ బాబు

పి.యస్.ఆర్.కె. ప్రసాద్

కె. మురళీ మోహన వర్మ



సంపుటి 40 సంచిక 11

పేజీలు 44

జులై 2021

5సం॥ల చందా రూ. 250

2సం॥ల చందా రూ. 120

సంవత్సర చందా రూ. 60

విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్ , A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి. M.O , బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా

మేనేజరు

సమర్థ సద్గురు మాగజైన్

శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు

గుంటూరు జిల్లా

Printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor PALURI SIVA RAMA KALI PRASAD


**ఈ సంచికలో** ............................. ....... **పేజీ**


దాశరథీ శతకము ..................................................4

శ్రీబాబూజీ ఉవాచ.................................................. 5

అమ్మమాట........................................................ 9

అగస్త్య హృదయం ........................ ...............11

మాతృదేవో భవ! ................... ...............................13

మంత్రోపదేశం ............ ...................... ......................15

రామాయణంలో స్త్రీ పాత్రలు.......................17

జ్ఞాన దీపం ........................ .......................................19

మంత్రం ................................. .....................................21

బాబూజీతో అనుభవాలు ...............................25

ఆక్సిజన్ ......................... ...............................................27

ఎవరు అస్పృశ్యుడు? ........................................29

మానవ శరీరం ............................. ......................31

కైవల్యోపనిషత్ ... ..................................................32

శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు............................34

శ్రీబాబు దివ్యవాణి ..............................................35

కక్కయ్య ......................... ...........................................36

సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....39

విష్ణు కథలు ....... ............................. ...............41

## దాశరథీ శతకము - భద్రాచల రామదాసు

12) **గురుతరమైన కావ్యరస గుంభనకబ్బుర మందిముష్కరుల్**
**సరసులమాడ్కి సంతసిల జాల రదెట్లు శశాంక చంద్రికాం**
**కురముల కింద కాంతమణి కోటిస్రవించిన భంగివింధ్యభూ**
**ధరమున జాఋనే శిలలు దాశరథీ కరుణాపయోనిధీ!**

భావం - మూఢులు గ్రంధములలోని రసము యొక్క కూర్పునకు రసికులవలె సంతోషింపజాలరు. ఎట్లన చంద్రుని వెన్నెలకు చంద్రకాంత శిలలు కరిగి జారునట్లు వింధ్యపర్వతమున నుండు రాళ్ళు జారవు. దాశరథీ కరుణాపయోనిధీ!




ఉద్యోగంలో హాయిగా ఉండాలంటే ఏం చేయాలి?
రుద్రాక్షమాలను ఎక్కడ ధరిస్తే అది తులసీధరుడికి చెందుతుంది?
ఎవరు ఉపాసించ దగినవారు?
శిష్యునికి అత్యుత్తమ యోగ్యత ఏది?
రంగడు ఉడికే అన్నం గిన్నెలో చెయ్యి పెట్టినా ఎందుకు కాలలేదు?
మతం అంటే ఏమిటి?
మనకు బంధాలు దేని ద్వారా వస్తాయి?
వశిష్ఠుడు బ్రహ్మదేవుని తన ఆయుష్షుకు కామా మాత్రమే పెట్టమని, ఫుల్‌స్టాప్ వద్దని ఎందుకు అడిగాడు?
ద్రవ్యాన్ని పరులకు ఇవ్వకు, తాను తినక దాచిపెడితే ఏమౌతుంది?

***సమాధానాలు లోపలి పేజీలలో...........................***

# శ్రీబాబూజీ ఉవాచ

- కీ.శే. పరాశర ప్రసాద్

8-11-1980

ఈరోజు ఉదయం 10గంటలకు శ్రీ బాబూజీ దర్శనం యిచ్చారు. శ్రీబాబు మాట్లాడుతూ 'వార్తా పత్రికలో పడిన ఉపన్యాసము గురించి నేను చెప్పినపుడు మీరంతా తబ్బిబ్బయ్యారు కదూ! శ్రీ బాబుకి ఇంగ్లీషు వచ్చునా అని?' ఇందిర కలుగజేసుకుని 'మీకు ఇంగ్లీషురాదని ఎవరన్నారు?' అన్నారు.



శ్రీ బాబు మాట్లాడుతూ "ఇప్పుడు అనుకోలేదులే కాని ఆనాడు భీమవరంలో నువ్వు, మీ అక్కయ్య అనుకోలేదా? ఈ నంగివాడు, మూగవాడు మాట్లాడటం, వీళ్ళంతా నవ్వటం. నన్నే మాట్లాడమంటే దంచేస్తాను" అని ఇందిర వాళ్ళ అక్కయ్య అనుకొంది. ఇందిర మాత్రం ఒంట్లో బాగాలేదుగా అన్నింటికి 'ఊ'కొట్టింది అని అన్నారు. నన్ను ఉద్దేశించి శ్రీ బాబు "మీరూ, ఇందిర ఒకే కాలేజిలో పని చేయటం చాలా అదృష్టము. ఉద్యోగధర్మాన్ని నిర్వర్తిస్తూ చక్కగా దైవచింతన చేసుకొంటే ఎంతో హాయిగా ఉంటుంది. వెంకమ్మ, పుల్లమ్మని గురించి చర్చించడం కన్న" అని అన్నారు.

డాక్టరు స్వర్ణ పేపరు తెచ్చింది. శ్రీ బాబూజీ మళ్ళీ భీమవరం సంగతి చెప్పారు. "హనుమాయమ్మగారు పండితురాలు. ఆమెకు రుద్రాక్షమాల ఉండేది. చాలా పొడవుగా ఉండేది. రుద్రాక్షని మనస్సులో ధరిస్తే ఆ మాల తులసీధరుడికి చెందుతుంది. ఎంతో ఆనందంగా వుంటుంది" అన్నారు శ్రీ బాబూజీ.

వీరికి చాలా ఆచారం, మడి. ఎప్పుడూ మడిమడి అని డాన్సు చేసేవారు. నేను చెప్పేది నిజం "తూనాబొడ్డూ" ఈ బాబు ఎన్నడూ అసత్యము ఆడడు అన్నారు.

ఆమె కోరినట్లుగానే మూడవరోజున ఆమెను ప్రసంగించమన్నారు. ఆమె పాండిత్యాన్ని శ్లోకాలతో కలిపి కూర్చి ప్రసంగించారు.

ఆ ఉపన్యాసం తర్వాత "చక్కగా, మనోహరంగా, చిలుక పలుకుల్లాగా బాగుంది" అన్నారు శ్రీ బాబు.

అందరూ ఆమె దగ్గరకు వచ్చి శ్రీ బాబుగారు మీ ఉపన్యాసం బాగుందన్నారు "చిలకపలుకుల్లాగా" అని అన్నారు. అలా అందరూ అనటం పుండును కాకులు పొడిచినట్లయింది.

ఆ తరువాత శ్రీ బాబూజీ ప్రసంగించారు. అది ఒక బహిరంగ సమావేశము. ఆ సమావేశానికి అందరూ వచ్చారు. దాంట్లో రామదాసు యొక్క గురుభక్తిని గురించి చెప్పారు శ్రీ బాబు.

రామదాసుని తానీషా ఎన్నివిధాల హింసించి చివరకు చెరసాలలో ఉంచి అనేకవిధాల బాధపెట్టినప్పటికి తన విశ్వాసాన్ని, భక్తిని విడనాడలేదు. అటువంటి విశ్వాసమే కావాలి.

తన గురువైన కబీరుదాసు వచ్చి నీవు దైవకార్యానికి వినియోగించిన పైకాన్ని విద్యార్థులకు, ప్రజల వినియోగార్థం ఇచ్చివేసినట్లయితే, తానీషా నీ శిక్షను రద్దుచేస్తాడు అని రామదాసుకు కొంచెం భ్రాంతిని, ఆశని కలుగజేస్తాడు. ఇలాగైతే పరమాత్మునిపై విశ్వాసాన్ని కోల్పోతాడేమోనని.

రామదాసు దానిని గ్రహించి పరమాత్మయే గురుమూర్తిగా తన్ను పరీక్షిస్తున్నాడని ఎరిగి 'గురుదేవా! క్షమించండి. నేను ఆ పని చేయలేను. అసత్యమైన ఈ దేహం కోసం సత్యమైన దానిని వదులుకోలేను. ఈ విషయంలో గురుదేవుని మాట దాటినందుకు క్షమించండి' అంటాడు.

"రామదాసు సత్యమార్గము తప్పలేదు కదా! అది గురువాజ్ఞ మీరినట్లవుతుందా? రామదాసు విశ్వాసం బొమ్మరాయివంటిది. బొమ్మరాయిని నీటిలో వేస్తే నీటిని పీలుస్తుందా? బొమ్మరాయివంటి మనస్సుని ఏ సంకటములు గాని, ఏ సంకల్పములు కాని అంటవు. అటువంటి మనస్సు కావాలి. అటువంటి భక్తి కావాలి. అదే అరూఢమైన భక్తి. అటువంటి మహాభక్తికి ఆధ్యాత్మిక శక్తికి తేడా లేదు. కాని మట్టిని నీటిలో వేస్తే ఏమవుతుంది. మెత్తబడుతుంది. అటువంటి మెత్తబడే మనస్సు తప్పక సంకటములకు గురి అవుతుంది.

స్టాండర్డ్ పిప్పరమెంట్ ఎప్పుడూ ఒకే రుచి కలిగియుంటుంది. దానిరుచి మారదు. చివరివరకు అదే రీతిగా ఉంటుంది. కాని అదే పిప్పరమెంట్ వేరేదైనట్లయితే తప్పక రుచి మారుతుంది. రామదాసు చలించలేదు, తన విశ్వాసాన్ని కోల్పోలేదు.

వెంటనే కబీరుదాసు నాయనా! నీ విశ్వాసం చాలా గొప్పది. నీ భక్తి పరిపూర్ణమైనది. నీకు తప్పక భగవత్సాక్షాత్కారము కల్గుతుంది అంటాడు. అయితే ఇదే విశ్వాసం చివరివరకు నిలబడాలి. చలించరాదు అని అనుకుంటాడు. వెంటనే తానీషా దగ్గరకు వెళ్ళి అదే విషయాన్ని గంభీరంగా చెప్తాడు. దానికి తానీషా కూడా భీతి చెందుతాడు.

ఇటువంటి విశ్వాసము, భక్తి పొందటానికి జన్మ సంస్కారము చాలా అవసరం. చిలకను 20 సం॥లు పెంచి రామనామాన్ని వల్లింపచేస్తాము. ఎంతో ముద్దుగా, అందంగా, శ్రవణానందకరంగా పలుకుతుంది. కాని పిల్లి దాన్ని పట్టుకుని చంపబోయినపుడు కీర్‌కీర్ అని మాత్రమే అరుస్తుంది కాని అంతవరకు నేర్చిన రామనామాన్ని ఉచ్చరించదు. ఆ రామనామాన్ని ఉచ్చరిస్తే అది రామునిలో లీనమై జన్మరాహిత్యాన్ని పొందుతుంది.

ఈ విధంగా ఉపన్యాసాన్ని ముగించగానే అందరూ బాబుగారి ఈరోజు ఉపన్యాసంలో చిలక ఉదాహరణకి నిన్నటి హనుమాయమ్మగారి చిలకపలుకులు అన్న మాటకి ఏమిటి సంబంధం? అని అనుకున్నారు.

అటువంటివి ఏమి మాట్లాడకండి అన్నారు శ్రీ బాబూజీ.

హనుమాయమ్మగారు మడి, ఆచారం అని బయట ఆచరిస్తూ లోపల మాత్రం ఇందిర స్నేహితురాండ్రు రకరకాల వారికి అన్నం వండిపెట్టేవారు. ఈ విధంగా లోపల ఒకరకంగా, బయట ఒకరకంగా ఉండటం తగునా! ఎప్పుడూ ఒకేరీతిగా ఉండాలి.

భీమవరం తాతయ్యగారు అలాగే ఉండేవారు. మొదట్లో వారింట్లోనే పూజ గదిలో నేనుండేవాడిని. కాని ఆయన దూరంగా వుండేవారు. క్రమేపీ ఆయన దగ్గరైనారు. మొదట దూరంగా కూర్చోటం తర్వాత గదిలోకి రావటం ఆ పిమ్మట దగ్గరగా కూర్చోవటం చివరకు నమస్కరించి లక్ష్యార్థాన్ని స్వీకరించి ఆచరించటం. అంతవరకు హరిజనులను ద్వేషించే ఆయన, ఇంట్లోనే పనిచేసే మహంకాళి అనబడే

మాలవానిని మంచినీళ్ళు తెమ్మనేవారు. అతన్ని తనచెంతనే కూర్చొని భోజనం చేయమనేవారు.

వారింట ఒక వివాహం వచ్చింది. అప్పుడు వారి బంధువులు మొదట వివాహానికి రాము అన్నారు. నాయనా! నా కోసం నీ వాళ్ళందర్నీ వదులుకోవద్దు అన్నప్పటికి విన్పించుకోకుండా, వస్తే వస్తారు లేకపోతే లేదన్నారు. చివరికి కరణాలు అందరూ వచ్చారు. అన్ని వర్ణాలవాళ్ళు సమబంతిని కూర్చుని భోజనం చేశారు. అఖరుకు పురోహితుడు కూడా ఆ వంటకాల వాసనకు, ఆకలికి, జిహ్వాచాపల్యానికి తట్టుకోలేక పంక్తి భోజనం చేశాడు.

తాతయ్యగారు మంచిభక్తుడు. భక్తి మొదట్లో సగుణంగానే వుండాలి. సగుణంనుంచి నిర్గుణంలోకి వెళ్ళాలి. ఆ తర్వాత పూర్ణస్థితి. మొదట బిల్డింగ్ కట్టేటప్పుడు స్లాబ్‌వేసే ముందు క్రింద కొన్ని ఆధారాలు ఉంచుతారు. పైన వేసిన స్లాబ్ గట్టిపడిన తర్వాత ఆ ఆధారాన్ని తీసి వేస్తారు. సగుణారాధన కూడా అంతే. భగవంతునియందు భక్తి, విశ్వాసము గట్టిపడిన తర్వాత నిర్గుణస్థితికిపోతాడు. అప్పుడు సగుణారాధన అవసరం ఉండదు. మొదట పునాది గట్టిపడాలి. ఆ తర్వాతనే పైన కట్టేది గట్టిగా ఉంటుంది.

అందుచేతనే గురుపాదతీర్థం మొదట స్వీకరించి, గురు లక్ష్యార్థాన్ని అమలు చేస్తేనే, భక్తి విశ్వాసం పెరుగుతాయి. అరూఢమైన భక్తిచేత పరమాత్ముని కటాక్షానికి పాత్రుడవుతాడు. పరమాత్ముడు కరుణామయుడు. దయార్ద్ర హృదయుడు. పరమాత్ముడు ఒక్కొక్కసారి శిష్యుని పరీక్షిస్తాడు. శ్రీ కృష్ణ పరమాత్ముడి పన్నాగం అటువంటిదే. భీష్మ, ద్రోణ, దుర్యోధన, కర్ణాదులు పరాక్రమవంతులు. వారిని జయించటం అంటే సామాన్యమా? అందుచేత అర్జునుని అస్త్రవిద్యను మెరుగుపెట్టటానికి ఏ అస్త్రము ఏ ఏ సమయంలో ఎలా వాడాలో తెలియపరిచే నిమిత్తం, తనతో యుద్ధాన్ని సృష్టిస్తాడు.

త్యాగయ్య రామ ప్రభువును ప్రభూ నాకేమైనా ఆపదవస్తే చెప్పుకునేందుకు నీవున్నావు. కాని నీకు చెప్పుకునేందుకు ఎవడున్నాడు? అని ప్రశ్నిస్తాడు. అదీ పరిపూర్ణ విశ్వాసం అంటే" అన్నారు శ్రీబాబు.

# అమ్మమాట

- రమణ ప్రసాద్

## నిజంగా విన్న వాడెవడు?

కేవలం శ్రవణం చేస్తే చాలా? భగవంతుడు చెవులకు మూత పెట్టలేదు. అసలు నిజంగా విన్నవాడెవడు? తాను విన్నది ఎవరు ఆచరిస్తారో వారే నిజంగా విన్నవారు.



శ్రవణం, అంటే వినడం, ఒక జబ్బు కాకూడదు. విన్నటువంటి విషయం మళ్ళీ మననం చేసుకుని ఆచరణలో పెట్టుకోవాలి. శ్రీగురుదేవులు మనకు 'మూడు పుట్టెలు' కథ చెబుతూ వుండేవారు. ఒక చెవితో విని, రెండవ చెవిలో నుంచి వదిలివేసేవారు అథములు. ఒక చెవితో తాను విన్నది ఇతరులకు చెప్పేవారు మధ్యముడు. తాను విన్నది హృదయములో పదిల పరచుకుని ఆచరణలో పెట్టుకునేవాడు ఉత్తముడు. ఇంకా శ్రీ స్వామి చెప్పేవారు 'మీ అందరూ బాగా శ్రవణం చేయాలి. అనువుల చేనులో పడ్డ ఆవుమేసినట్లు గురుబోధ శ్రవణం చేశాక తిరిగి, బాతాఖానీలో మునిగిపోక, నలుగురూ ఒకచోట కూర్చుని, విన్న బోధ గురించి చెప్పుకోండి. దానిని చక్కగా పుస్తకంలో వ్రాసుకోండి. అది మీకు ఎంతో పని చేస్తుంది. చక్కటి మననం అవుతుంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు మీరు దానిని చదువుకో వచ్చు. అది మీకే కాకుండా ఇతరులకు కూడా ఎంతో ఉపయోగ పడుతుంది. మీ సాధనా మార్గం సుగమం అవుతుంది.'

అసలు గురువు అంటే ఎవరు? మనం ఆరాధించే దేవుడి యొక్క దైవత్వమును గురించి మనం తెలుసుకునేటట్లు చేసేవారే గురువు. వారే ఉపాసింపదగినవారు అని నిరాలంబోపనిషత్ ఈ విధంగా చెబుతోంది 'కొ ఉపాస్యః?' ఎవరు ఉపాసింపదగినవారు? అని అర్థం. 'సర్వ శరీరస్థ చైతన్య ప్రాపకో గురురుపాస్యః' అంటే సర్వ శరీరముల యందు వున్న చైతన్యమును మనకు పొందింపజేయువాడైన గురువు

ఉపాసింపదగినవాడు.

ఒక శిలలో నుండి ఒక మూర్తిని చేయడానికి శిల్పి ఆ శిల నుండి అక్కర్లేనివన్నీ, అంటే తాను మనస్సులో ఊహించుకున్న మూర్తికి అడ్డుగా వున్న రాతినంతా ఉలిపెట్టి చెక్కిపారవేస్తాడు. అప్పుడు తాను అనుకున్న మూర్తి బయటపడుతుంది. అదే విధంగా మనలోనే వున్న చైతన్యాన్ని గుర్తించడానికి వీలులేకుండా చేస్తున్న వాటినన్నింటినీ తీసివేసి, దానిని మనం గుర్తించేటట్లు చేస్తున్నారు శ్రీగురుదేవులు.

రాముడిలో ఏ చైతన్యమైతే వున్నదో, అదే చైతన్యం రావణాది దుష్టులలోనూ వున్నది. కానీ, చైతన్యానికి ఆయా ఉపాధుల స్వభావాలు మంచిగాని, చెడుగాని ఏవీ అంటవు. గుఱ్ఱాన్ని తీసుకుని వెళ్ళి నీళ్లల్లో ముంచగలం గానీ, దానిచేత నీళ్ళు త్రాగించ గలమా? అలాగే మనకి చెబుతారు. కానీ, వారు చెప్పిన బోధను శ్రవణం చేసి, ఆచరించి, అనుభవానికి తెచ్చుకోవలసినది మనవే. అదే గీతాచార్యుడు ఉద్ధరేదాత్మనాత్మానమ్ అని తెలవిచ్చారు.

బ్రహ్మజ్ఞానికి ఒకదాని పైనే ఆశ అన్నారు. ఏమిటి ఆ ఆశ? మనని మనం గుర్తించడమే వారి ఏకైక ఆశ. అది బాహ్యంగా చూసేది, చేసేది కాదు. అది ఆత్మ విచారణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.

నీ లోని చైతన్యాన్ని గుర్తించు. అదే ఆత్మ. అదే భగవంతుడు. 'ఇది కాదు, ఇది కాదు (నేతి, నేతి)' అని విచారణ చేస్తూ వెడితే, నీలో వున్న చైతన్యాన్ని గుర్తించగలుగుతావు. జీవితం ఉండగానే, దానిని గుర్తించాలనే ఆవేదన రావాలి. అట్టి గట్టి సాధన చేయడానికి కావలసిన అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యములను, అఖండ ఆయురారోగ్య ఐశ్వర్యము లను ప్రసాదించి గురుపాదుకలు సర్వదా కాపాడుగాక! సుఖీభవ! సుఖీభవ!

# అగస్త్య హృదయం

- వారణాసి కాళీప్రసాద్ U.S.A

(గత సంచిక తరువాయి)

**రశ్మిమంతం సముద్యన్తం దేవాసుర నమస్కృతం ।**

**పూజయస్వ వివస్వన్తం భాస్కరం భువనేశ్వరం ॥**

**తాత్పర్యం** - కిరణ సమూహం కలవాడు, జగతిని జాగృతం చేస్తూ దేవాసురులతో నమస్కరింపబడేవాడు, మిక్కిలి తేజస్సుతో సమస్త భువనములకు ఈశ్వరుడైన సూర్య భగవానుని పూజింపుము.

ఈ శ్లోకము కిరణములతో ప్రపంచమును మేల్కొలిపే సూర్యుని గురించే కాక, తేజోరూపమై, జ్ఞానరోచస్సులను వర్షించే గురు భగవానుని విశిష్ఠతను తెలుపుతోంది. చీకట్లను పారద్రోలుతూ **రశ్మిమంతమై** ఉదయించే బాలభానుడు అజ్ఞానాంధకారమును తొలగించి, జ్ఞానకిరణములను అందించే సద్గురు కృపకు ప్రతీక. ఈ తత్వమునే **అజ్ఞానధ్వాంత మార్తాండాయ నమః** అన్న నామం వివరిస్తోంది.

**సముద్యన్తం** అటువంటి పరిపూర్ణమైన జ్ఞానోదయమును కలిగించే సద్గురు కృపను సూచిస్తోంది. **భాస్కరం** అన్న శబ్దం కాంతి కిరణములనే కరములుగా కలిగి అన్నింటినీ స్పృశించే సూర్యునితో పాటుగా తమ అపూర్వ కరములతో మనలను అక్కున చేర్చుకునే సద్గురు ప్రేమకు అద్దం పడుతోంది. మరి ఆ గురుదేవులు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులన్న విషయాన్ని **భువనేశ్వరమ్** అనీ, మిగతా కాంతులన్నిటినీ మరుగు పరచే ఆయన అఖండ జ్యోతి స్వరూపమును **వివస్వన్తమ్** అనీ అగస్త్యులు వివరిస్తున్నారు.

భాస్కరుడు దేవదానవులిద్దరితోనూ పూజింపబడతాడనే ప్రస్తావన **దేవాసుర నమస్కృతమ్** లో కనిపిస్తుంది. విశేషమేమిటంటే ఆదిత్యుడు అదితి పుత్రుడుగా దేవతల పరివారమునకు చెందినవాడైనా, నిష్పక్షపాతంగా అందరిపైనా సమంగా కాంతిని ప్రసరిస్తాడు. ఇదే విషయాన్ని శంకరులు **జాతి నీతి కుల గోత్ర దూరగమ్, నామ రూప గుణ దోష వర్జితమ్, దేశకాల విషయాతి వర్తియత్, బ్రహ్మ తత్వమసి భావయాత్మని** అంటూ వివరించారు.

శ్రీబాబూజీ తమ బోధలలో పై శ్లోకమును పలుమార్లు ప్రస్తావిస్తూ, గురుదేవుల కరుణ అవ్యాజము, అపారమై, జాతి, నీతి, కుల, గోత్రాదులకు అతీతమని శలవిచ్చారు. కృష్ణపరమాత్మ భగవద్గీతలో 'మానవునిలో దైవీ గుణాలు మరియు ఆసురీ గుణాలు రెండూ వుంటాయని, సాధకుడు క్రమంగా దైవీ గుణాలను పెంపొందించుకుంటూ, ఆసురీగుణాలను దూరం చేసుకోవాల'నీ బోధించారు. అది కేవలం గురుపాద సమాశ్రయం వలననే సాధ్యమవుతుంది.

**పూజయస్వ** (నువ్వు సూర్యుని పూజింపుము) అన్నది ఒక్కటే ఆదిత్య హృదయంలో అగస్త్యులు ఇచ్చిన ప్రత్యక్షమైన ఆదేశం. ఇటువంటి ఆదేశమునే **యుధ్యస్వ** (కర్తవ్యమును నిర్వర్తింపుము) అని కృష్ణ పరమాత్మ అర్జునునికి ఇచ్చాడు. నిజానికి గురువు చేత ఆదేశింపబడటం ఒక అత్యుత్తమ యోగ్యత. కానీ, దానిని అక్షర సత్యమైన ప్రమాణముగా ఆచరించిన శిష్యుడే పరిపూర్ణముగా తరిస్తాడు. శ్రీబాబూజీ మహరాజ్ 'మీరందరూ సర్వేసర్వత్రా మరియు మీలో కూడా వున్న భగవంతుని గుర్తించి, ఆ పరమాత్మ స్వరూపులు అవ్వాల'ని ఆశీర్వదించేవారు. ఆ ఆజ్ఞను తు.చ. తప్పక శిరసా వహించిన అమ్మ రూపంలో ఆయనే ఈనాడు ప్రకాశిస్తున్నారు. ఆ విధంగా ప్రగాఢ విశ్వాసంతో గురువాజ్ఞా పాలన చేయాలని ఈ శ్లోకం అంతర్లీనంగా వెల్లడిస్తోంది.

- సశేషం

**గురుభక్తులైన శ్రీ ధర్మారెడ్డిగారు కర్నూలు జిల్లా, నందికొట్కూరు దగ్గర 33 గదులతో శ్రీకాళీప్రసాద ఆశ్రితాశ్రయం నిర్మిస్తున్నారు. ఈ సత్కార్యానికి గానూ ఒక్కొక్క గది కొరకు కాకతీయ యూనివర్సిటీలో కెమిస్ట్రీ ప్రొఫెసర్‌గా పనిచేసిన శ్రీబాల స్వామిగారు 2,80,000; అలాగే కర్నూలు వాస్తవ్యలు శ్రీ వి. వేంకటేశ్వర్లు గారు 2,80,000 విరాళంగా సమర్పించారు. వారిపై, మరియు వారి కుటుంబ సభ్యులపై శ్రీ సద్గురు దేవుల శుభ ఆశీస్సులు వర్షించుగాక!**

# మాతృ దేవో భవ!

సేకరణ - ఎమ్. జానకిరామశాస్త్రి

ఒక యువకుడు మాతృఋణం తీర్చుకోవాలని ఒక లక్ష రూపాయలు తెచ్చి తల్లికి ఇస్తూ, 'అమ్మా! ఈ డబ్బుని నీకు ఇష్టమైన విధంగా ఉపయోగించుకో. దీనితో నీ ఋణం తీర్చుకున్నాను అని భావిస్తాను' అన్నాడు. తల్లి నవ్వి ఊరుకుంది. కానీ ఆ యువకుడు అదే మాటను మళ్ళీ మళ్ళీ అనడంతో- తల్లి ఇలా అంది, 'బిడ్డా! నా ఋణం తీర్చుకోవాలి అనుకుంటే ఈ డబ్బు నాకు అవసరం లేదు. నీవు ఒక రోజు రాత్రి పూట నావద్ద పడుకో చాలు' అంది. ఆ బిడ్డడు సరే అని ఆరోజు తల్లి మంచం మీద ఆమె ప్రక్కనే పడుకున్నాడు.

అతనికి నిద్రరాగానే తల్లి లేపి 'నాయనా! దప్పిక అవుతోంది, నీళ్ళు త్రాగించు' అంది. కొడుకు సంతోషంగా లేచి గ్లాసుతో నీళ్ళిచ్చాడు. రెండు గుటకలు వేసి గ్లాసును జారవిడిచింది. నీళ్ళుపడి పక్క తడిసి పోవడం చూసి 'ఏమిటమ్మా ఇది!' అన్నాడు. పొరపాటు అయింది నాయనా! అంది తల్లి. కొడుకు మౌనంగా పడుకున్నాడు. అతడికి కాస్త నిద్రపట్టగానే తల్లి మళ్ళీ లేపి 'బిడ్డా! దప్పిక అవుతోంది, మంచి నీళ్ళు ఇవ్వు' అంది. 'ఇప్పుడే కదా నీళ్ళు త్రాగావు, ఇంతలోనే మళ్ళీ దప్పిక అయిందా...? ప్రత్తి గింజలు ఏమైనా తిన్నావా ఏమిటి?' అంటూ చిరాగ్గా లేచి నీళ్ళు ఇచ్చాడు.

తల్లి మొదటి మాదిరిగానే ఒకటి రెండు గుటకలు వేసి నీటిని ప్రక్కమీద ఒలక బోసింది. కొడుకు కోపంతో 'అమ్మా ! ఏమిటిది?, పక్కంతా తడిపేశావు ... కళ్ళు కనిపించటం లేదా?' అన్నాడు.

'నాయనా! చీకటిగా ఉండటంతో గ్లాసు చేతి నుండి జారి పోయింది" అని చెప్పింది తల్లి. అది విని కోపాన్ని తమాయించుకున్న కొడుకు మళ్ళీ నిద్రలోకి జారుకున్నాడు. అంతలో తల్లి మళ్ళీ లేపి మంచి నీళ్ళు అడగడంతో కోపం పట్టలేక పోయాడు. 'అమ్మా! ఏమిటి.... దప్పిక దప్పిక అని నా దుంప తెంచుతున్నావు. నన్ను అసలు నిద్రపోనిస్తావా లేదా?' అంటూ నీళ్ళు తీసుకువచ్చి 'ఇదిగో త్రాగి చావు!' అన్నాడు. తల్లి ఎప్పటిలాగానే ఓ గ్రుక్క త్రాగి మిగిలిన నీళ్ళతో ప్రక్కను

తడిపేసింది. ఇది చూసిన కొడుకు ఇక సహించలేక .... 'అమ్మా! నీకు బుద్ధుందా? లేదా ఏమిటిది? ఇలా వేధించడానికేనా నన్ను నీ మంచం మీద పడుకోమన్నావు? ఈ తడి బట్టలమీద ఎట్లా పడుకోవాలి? చూడబోతే నీకు మతి పూర్తిగా పోయినట్లు ఉంది... అందుకే ఇలా చంపుకుతింటున్నావు' అంటూ ఆగ్రహంతో కేకలు వేశాడు.

అప్పుడు తల్లి... 'బిడ్డా! చాలించు నీ అరుపులు! నా ఋణం తీర్చుకుంటానన్నావు, తల్లి ఋణం తీర్చుకోగలుగుతావా? నీ తల మీద ఎన్ని వెంట్రుకలు ఉన్నాయో అన్ని జన్మలెత్తి, నిరంతరం సేవచేసినా మాతృఋణం నుండి విముక్తుడవు కాలేవు. ఎందుకు అంటావా? నువ్వు పసిబిడ్డగా ఉన్నప్పుడు రోజూ పక్కమీదే మలమూత్రాదులు చేసేవాడివి. నీ తడిసి పోయిన బట్టలు విప్పేసి, నా కొంగుతో నిన్ను కప్పేదాన్ని, పక్కబట్టలను నువ్వు తడిపిన వైపు నేను పడుకుని నిన్ను పొడిగా ఉన్నవైపు పడుకోబెట్టి నిద్రబుచ్చేదాన్ని. ఇలా ఒక రోజు కాదు, ఒక వారం కాదు, కొన్ని సంవత్సరాలపాటు - నీ అంతట నువ్వు వేరేచోట పడుకోగలిగే వరకూ నేను ప్రతిరోజూ అలానే - ఎంతో ప్రేమతో చేస్తూ ఉండేదాన్ని. కానీ, నువ్వు ఒకటి రెండు సార్లు నీళ్లతో పక్క తడిపినందుకే కోపం వచ్చి విసుక్కుంటున్నావు. ఒక్క రాత్రి నిద్రలేనందుకే వీరంగం వేస్తున్నావు, నీవు నా ఋణం ఎలా తీర్చుకోగలవు?' అంది తల్లి.

అప్పుడు ఆ కొడుకు సిగ్గుపడి తల్లి పాదాలు పట్టుకుని, 'అమ్మా! నా కళ్ళు తెరచు కున్నాయి. బిడ్డలను కని పెంచే క్రమంలో తల్లి పడే శ్రమకు, ఆమె చేసే సేవలకు, ఆమె త్యాగాలకు, కష్టానికి, సహనానికీ బదులు తీర్చుకోవడమన్నది ఎన్ని వందల సంవత్సరాలు సేవలు చేసినా జరిగే పని కాదు. నీ ఋణం చెల్లించడం అసంభవం. నేనే కాదు, లోకంలో ఎవరూ కూడా తల్లి ఋణం ఎప్పటికీ తీర్చుకోలేరు' అన్నాడు.

(గత సంచిక తరువాయి)

# మంత్రోపదేశం

- ఎన్. కుట్టీ

ఆ గ్రామంలో ఒకరి ఇంటికి వెళ్ళి ఆ గుమ్మం ముందు నిలబడి 'భవతీ! భిక్షాం దేహి!' అన్నాడు. ఆ ఇల్లాలు కొన్ని బియ్యం తెచ్చి 'ఓం నమో నారాయణాయ' అంటూ అతని జోలెలో వేసింది. అది విన్న రంగడు ఆశ్చర్యపోతూ 'ఇదేమిటబ్బా! గురువుగారు ఈ మంత్రం నేను ఇంతవరకూ ఎవ్వరికీ చెప్పలేదు, నీకే చెబుతున్నాను అన్నారు నాతోటి. మరి ఈవిడకు ఈ మంత్రం ఎలా తెలిసిందబ్బా!' అనుకున్నాడు.

మళ్ళా వేరే గృహం ముందు నిలబడి 'భవతీ! భిక్షాం దేహి!' అన్నాడు. ఆ ఇల్లాలు కొన్ని బియ్యం తెచ్చి 'ఓం నమో నారాయణాయ' అంటూ అతని జోలెలో వేసింది. రంగడు ఆశ్చర్యంతో 'ఇదేమిటి! గురువుగారు ఇది రహస్యమైంది, మహిమగల మంత్రం అని చెప్పారే! అని ఇంకా ఆశ్చర్యపోతూ మరొక ఇంటికి వెళ్ళి, 'భవతీ! భిక్షాం దేహి!' అన్నాడు. ఆ ఇల్లాలు కొన్ని కూరగాయలు తెచ్చి 'ఓం నమో నారాయణాయ' అంటూ అతని జోలెలో వేసింది. ఇలా నాలుగైదు ఇళ్ళకు తిరిగాడు. ప్రతి ఇంటిలోనూ ఇదే పరిస్థితి ఎదురైంది. రంగడు ఆ బియ్యం, సరుకులు, కూరగాయలు అన్నీ పట్టుకుని ఆశ్రమానికి తిరిగి వస్తూ మనస్సులో ఇదేం గురువుగారు! నాతో అన్నీ అబద్దాలే చెప్పారు. ఎవరికీ ఇవ్వలేదు ఇటువంటి మంత్రం. ఇది ఎవరికీ తెలియదు....అంటూ ఎన్నో చెప్పారు. తీరా చూస్తే అందరికీ ఇదే మంత్రం ఇచ్చినట్లున్నారు. ఏ ఇంటికి వెళ్ళినా ఇదే పలుకుతున్నారు' అనుకున్నాడు.

ఆశ్రమనికి చేరుకున్నాక, రంగడు పొయ్యి అంటించి ఎసరు పెట్టాడు. ఎసరు మరిగాక బియ్యం పోశాడు. కానీ అదేమి చిత్రమో ఎంతసేపటికీ అన్నం వుడకటం లేదు. భరద్వాజ స్వామి వచ్చి రంగడి ప్రక్కనే కూర్చుని వున్నారు. రంగడికి చాలా విసుగ్గా వుంది. కడుపులో ఆకలి మాడిపోతోంది. అన్నం ఎంతకీ వుడకటం లేదు. గురువుగారితో 'స్వామీ! ఎసట్లో బియ్యం పోసి చాలా సేపైంది. ఎందుకనో ఈ రోజు ఎంతకీ అన్నం వుడకటం లేదు. ఈ రోజు మనం పస్తు పడుకోవాలేమో!' అన్నాడు. అప్పుడు గురువుగారు 'రంగా! నీకు నేను ఏ మంత్రం చెప్పానో, ఆ మంత్రాన్ని నా మీద విశ్వాసం వుంచి మనసారా తలచుకుంటూ గరిట బదులుగా నీ చేతిని ఆ వెడి గిన్నెలో పెట్టి భయపడకుండా నీ చెయ్యే గరిట అనుకుని నమ్మకంతో, కళ్ళు మూసుకుని ఓం నమో

నారాయణాయ! అంటూ ఆ అన్నాని కలియబెట్టు. ఆ తరువాత ఏం జరిగిందో చెప్పు' అన్నారు.

రంగడు ఆయన చెప్పినట్లే మనస్సులో తలచుకుంటూ ఆ వేడి వేడి గిన్నెలో చెయ్యిపెట్టి కలియబెట్టాడు. ఆశ్చర్యం! తన చెయ్యి కాలలేదు. అన్నం అంతా మెత్తగా వుడికిపోయింది వెంటనే. రంగడు ఆశ్చర్యపోతూ 'గురుదేవా! నన్ను క్షమించండి. ఇంతకాలం నేను మిమ్మల్ని, మీ మంత్రాన్ని కూడా తిట్టుకున్నాను. ఈ రోజే తెలిసింది. ఇది ఎంత మహిమాన్వితమైనదో తెలుసుకున్నాను. నన్ను క్షమించండి' అన్నాడు. భరద్వాజస్వామి చిరునవ్వుతో 'నాయనా! నువ్వు ఇప్పుడు నేను చెప్పినట్లుగా విశ్వాసంతో ఆ చెయ్యి ఆ వేడి గిన్నెలో పెట్టావు. నా ఆజ్ఞ పాలించావు. భగవదనుగ్రహం పొందావు! ఇహ నీకు పునర్జన్మలేదు అని ఆశీర్వదించారు.'

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా జులై, ఆగస్ట్ 2021 మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోనండి.

***జులై 2021 :*** AS 3728, 5930, 6405, 8149.

***ఆగస్ట్ 2021 :*** AS 6420, 7351, 7352, 7353, 7486, 8345, 8538, 8548.

### పెదనింద్రకాలను శాఖలో కార్యక్రమాలు

**** ప్రతి గురువారము అన్నార్తులకు, సాధువులకు అన్నదానం జరుగును****

**జులై 2021**

4 ఆది - శ్రీగురుదశమి - శ్రీసద్గురుపాదపూజ

20 మంగళ - తొలిఏకాదశి - శ్రీ సద్గురుపాదపూజ

24 శని - (ఆషాఢ) గురు పూర్ణిమ - శ్రీ సద్గురు పాదపూజ.

**ఆగస్ట్ 2021**

3 మంగళ - శ్రీగురుదశమి - శ్రీసద్గురు పాదపూజ

22 ఆది - శ్రావణ పూర్ణిమ - శ్రీ సద్గురు పాదపూజ

30 సోమ - శ్రీకృష్ణాష్టమి - శ్రీ సద్గురు పాదపూజ.

# రామాయణంలో స్త్రీ పాత్రలు

-సుషుమ్నా ప్రసాద

# మండోదరి

మండోదరి హితవాక్యాలను రావణుడు పెడచెవిని పెట్టాడు. ఎంత చెప్పినా వినకపోయే సరికి, నిస్సహాయురాలై, చేయగలిగినది ఏమీ లేక, రావణాసురుని పాపకర్మలను చూడలేక, తానూ కళ్ళు మూసుకున్నది. ఈ ఆంతరంగిక ఘర్షణను దర్శింపజేస్తూ, నేత్రాలు మూసి నిద్రిస్తున్న రావణ, మండోదరులను వాల్మీకి మహర్షి మన కళ్ళముందు నిలిపాడు. భర్త శవం ముందు ఏడుస్తూ కూర్చుని మండోదరి ఇలా అంటోంది

**ఇంద్రియాణి పురాజిత్వా జితంత్రి భువనం త్వయా**

**స్మరద్భిరివత ద్వైర మిన్ద్రియై రేవ నిర్జితః**

'నాథా! పూర్వం ఇంద్రియములను వోడించి, త్రిభువనాలను జయించావు. ఆ కక్షతో నీచేత ఓడించబడిన ఆ ఇంద్రియములే ఇప్పుడు నిన్ను జయించాయి. ఎంత తపస్సు చేస్తే మాత్రం ఏమి లాభం? ఇంద్రియ లోలుడవై, నీ పతనాన్ని నీవే కోరి తెచ్చుకున్నావు.'

ఇలా నిగూఢంగా వున్న మండోదరి ఆధ్యాత్మిక హృదయాన్ని వాల్మీకి మహర్షి మనకు దర్శింపజేస్తాడు. భర్త శవం దగ్గర కూర్చుని శోకంతో మండోదరి పలికిన ఆ పలుకులు, ఆమె జీవితానికి, ప్రవర్తనకు ప్రతిబింబాలు. భర్తకు సలహాలు ఎప్పుడు ఇవ్వాలో, ఎప్పుడు ఇవ్వకూడదో తెలిసిన మండోదరి, ఇతరులకు తెలియకుండా ఏకాంతంలో వుండగా నచ్చచెప్పడానికి ప్రయత్నించింది. బరువైన సలహాలను తేలికగా మోసిన సుకుమార హృదయం మండోదరిది. కానీ, ఏం ప్రయోజనం? ఆమె ఇచ్చిన సలహాలన్నీ బూడిదలో పోసిన పన్నీరయ్యాయి.

విభీషణుడు సత్వగుణ ప్రధానుడని, అతని సలహాలను పాటించమని, సీతమ్మను రామచంద్రునకు తిరిగి ఇచ్చి, అతనితో మైత్రి చేసుకోమని ప్రబోధించింది. సీతమ్మను అరుంధతి కంటె, రోహిణి కంటె ఉత్తమురాలిగా ఆమెను వసుధకే వసుధగా వర్ణించిన మండోదరి శీలము నిరుపమానము. స్త్రీ సహజమైన అసూయ కించిత్ అయినా లేకుండా, సీతమ్మ పాతివ్రత్యానికి నిలువెత్తు నీరాజనమిచ్చిన సాధ్వీమతల్లి.

కెరటాలతో అల్లకల్లోలమైన సాగరంలో అడుగున ఆణిముత్యాలు, రత్నాలు వున్నట్లుగా, రాక్షస రాజ్యంలో కూడా మండోదరి అనే విజ్ఞానమణి మనకు దర్శనమిచ్చింది. అహంభావి, కామాంధుడైన రావణాసురునకు మండోదరి సందేశము, అడవికాచిన వెన్నెలలా వ్యర్థమయింది. తారకు, మండోదరికి ఎన్నో సారూప్యాలున్నాయి. ఇద్దరి భర్తలు (వాలి తార భర్త, రావణాసురుడు మండోదరి భర్త) మహావీరులే. కాని దురహంకారము, స్త్రీ వ్యామోహముతో కన్నులు మూసుకునిపోయి, పతివ్రతలు (తార, మండోదరి) ఇచ్చిన సలహాలను పెడ చెవిని పెట్టి, మరణాన్ని కోరి తెచ్చుకున్నారు. శరణాగతిని పొందమని వారిచ్చిన సలహా మంటగలిపారు. కాని వారి సోదరులిద్దరూ (సుగ్రీవుడు, విభీషణుడు) మాత్రం సీతాపతి రామచంద్రుని శరణాగతులై తరించారు. తమ మాటను తిరస్కరించి, శ్రీరామచంద్రుని చేతిలో విగతజీవులైన తమ భర్తల శవాల వద్ద కూర్చుని నిస్సహాయంగా రోదించారు తార, మండోదరి.

భర్త రావణాసురుని కామోద్రిక్తత, దుష్ప్రవర్తనల మధ్య మండోదరి మహిమాన్విత స్వభావము మరుగున పడిపోయింది. ఆమెకు మనం జోహార్లు అర్పించడం తప్ప ఆమె తల రాతను మార్చలేము.

**కరోనా మహమ్మారి విలయ తాండవం చేస్తున్న ఈ రోజుల్లో కూడా మన ఆశ్రమ హాస్పిటల్ డాక్టర్లు మరియు సిబ్బంది అవసరార్థులకు నిరంతరం వైద్యసేవ అందిస్తూనే వున్నారు. మే 2021లో 1269 పేషంట్స్‌కి ఉచితంగా వైద్యసేవలు అందించటమే కాకుండా, 27 కాన్పులు (14 సాధారణ కాన్పులు, 13 సిజేరియన్) పూర్తిగా ఉచితముగా చేయడం జరిగింది. ఈ మహత్కార్యానికి సహాయ సహకారాలు అందించిన భక్తులు మరియు దాతలకు శ్రీ గురుదేవులు అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యాలను, ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.**

**కార్య నిర్వాహక వర్గము**

SHKVPB Trust Hospital

# జ్ఞాన దీపం

సేకరణ - బొంబాయి కృష్ణారావు

ఒక సాధకుడు దైవత్వం గురించి పూర్తిగా తెలుసుకోవాలి అనుకున్నాడు. ఎలాగైనా సాధనచేసి జ్ఞాననేత్రం తెరచుకునేలా చేసుకోవాలని చాలా ఆశగా వున్నాడు.

ఒక గుహలో తపస్సు చేసుకుంటున్న గురువుగారి దగ్గరకు వెళ్ళాడు. గుహలోకి వెళ్ళేటప్పుడు అతనికి చిన్న వెలుగు కనిపించింది. దానికి దగ్గరగా వెళ్ళే కొద్దీ తగ్గిపోతూ చివరకు పూర్తిగా చీకటి అయిపోయింది. కటిక చీకటి అయిపోయింది. ఆ కటిక చీకటిలో అతనికి చాలా భయం వేసి ఆర్తితో 'ఓం నమః శివాయ' అని అరిచాడు. ఆ పిలుపు విన్న గురువుగారు ఎవరది అని అడిగారు. మీ అనుగ్రహంకోసం వచ్చాను అని సాధకుడు చెప్పాడు. ఆ గురువుగారు ఆ గుహలో కొన్ని సంవత్సరాలుగా వుంటున్నారు.

ఆ సాధకుడిని పరీక్షించాలనే ఉద్దేశంతో అక్కడ వున్న దీపాన్ని వెలిగించమని చెప్పారు. సాధకుడు ఎంత ప్రయత్నించినా ఆ దీపం వెలగలేదు. అగ్గిపెట్టెలో వున్న పుల్లలు అన్నీ అయిపోయాయి, కానీ దీపం మాత్రం వెలగటం లేదు అని గురువుగారితో ఆ సాధకుడు చెప్పాడు. అప్పుడు ఆ గురువుగారు ఆ ప్రమిదలో ఉన్న నీటిని తీసివేసి, నూనెతో నింపి వెలిగించమని చెప్పారు. సాధకుడు అలా ప్రయత్నించినా కూడా అది వెలగలేదు.

అప్పుడు గురువుగారు ప్రమిదలో వున్న వత్తి నీటిలో నానిపోయి వుంటుంది కాబట్టి, దానిని బాగా ఆరబెట్టి అప్పుడు ప్రయత్నించమని చెప్పారు. అలా చేసి సాధకుడు దీపం వెలిగించగలిగాడు. ఈసారి తనను అనుగ్రహించమని గురువుగారిని అడిగాడు.

అప్పుడు ఆ గురువుగారు ఆశ్చర్యంగా ఇప్పటిదాకా నీకు అనుగ్రహం పొందే మార్గమే కదా బోధించాను? అన్నారు. సాధకుడు తన అజ్ఞానాన్ని క్షమించమని, అర్థమయ్యేలాగ చెప్పమని అడిగాడు. అప్పుడు ఆ గురువుగారు ఈ విధంగా వివరించారు .....

'నీ హృదయం అనబడే ప్రమిదలో వత్తి అనబడే ఆత్మ వుంది.

అది ఇన్నాళ్ళూ కోరికలు, లోభం, అసూయ, అహంకారం మొదలైన దుర్గుణాలు అనే నీటిలో నానిపోయి వున్నది. అందువల్ల నువ్వు జ్ఞానం అనే దీపాన్ని వెలిగించ లేకపోతున్నావు. అవన్నీ తీసివేసి నీ హృదయాన్ని ప్రేమ, కరుణలతో నింపు. ఆత్మ విచక్షణతో సాధన అనే ఎండలో ఆరబెట్టు. హృదయాన్ని సాధన (ధ్యానం) విశ్వాసం అనే నూనెతో నింపు. అప్పుడు నీకు జ్ఞానదీపం వెలిగించు కోవడానికి వీలవుతుంది' అని ఆ సాధకునికి జ్ఞాన బోధ చేశారు.

మనందరిలోనూ పవిత్రమైన హృదయం వుంది. కాని, చీకటి అనే అజ్ఞానంతో మనసంతా చెడు ఆలోచనలతోనూ, దుర్గుణాలతోనూ నిండిపోవడం వలన దానిని గుర్తించలేకపోతున్నాము.

మన అజ్ఞానం ఎంతంటే దీపం వెలిగించ మన్నప్పుడు నీటికీ నూనెకు తేడా తెలియనటువంటి చీకటి స్థితిలో వున్నాము. మరి ఈ చీకటి నుండి బయటపడి జ్ఞానదీపాన్ని వెలిగించుకోవాలంటే మంచి సద్గురువు చాలా అవసరం. ఆ గురువు సాన్నిధ్యంలో కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అనే దుర్గణాలను, అహంకారాన్ని విడిచిపెట్టి ధ్యాన సాధన చేస్తే హృదయం పవిత్రమవుతుంది. అప్పుడు ఆ పవిత్రమైన హృదయంలో జ్ఞానమనే దీపం వెలిగించుకోవడం సాధ్యమవుతుంది.

## చందాదారులకు విజ్ఞప్తి

మీ మాసపత్రిక చందా నెంబరు LM అనే అక్షరాలతో ప్రారంభమయితే మీ చందా గడువు ఇప్పటికే ముగిసినది. అయినా శ్రీగురుదేవుల ఆధ్యాత్మిక సంపద అందరికీ అందజేయాలనే మహదాశయంతో ట్రస్టువారు స్వంత ఖర్చుతో ఇంకా పత్రిక మీకు పంపుతున్నారు. కనుక దయచేసి 1,116 రూలు చెల్లించి మీ చందాను పునరుద్ధరించు కొనవలసినదిగా విజ్ఞప్తి.


మంత్రం
మధుప
రండర్రా! ఇవాళ మీకు మంత్రోపదేశం చేస్తాను.
1
ఇది విన్నావా? ఇవాళ మన ఊరి తోటలో గురువుగారు అందరికీ మంత్రం ఇస్తున్నారుట.
2


గురుదేవా!
దయచేసి నాకు
కూడా మంత్రాన్ని
ప్రసాదించరా!
ఛీ! పో!
3


చిత్తం గురుదేవా!
మహాప్రసాదం.
4


'ఛీ! పో! ఛీ! పో! ఛీ! పో!' గురుదేవులు ఛీ! పో! అన్నారంటే అది నాలో మిగిలి ఉన్న 'నేను అంటరాని వాడిని' అన్న భావనను అన్నమాట.
5


అసలు ఈ శరీరమే నేను కానప్పుడు ఇంకా ఈ కులాలు, అంటరానితనాలు ఎక్కడివి?
6


ఏమర్రా! సాధన బాగా చేశారా? ఎలా ఉంది?
అంటే ఏదో బాగానే ఉంది స్వామీ! అయితే ఇంకా ఎటువంటి అనుభూతులూ కలుగలేదు.
7
గురుదేవా! మీరిచ్చిన మంత్ర జపంతో, విచారణతో నేనిప్పుడు నా అసలు స్వరూపాన్ని తెలుసుకొని బ్రహ్మానందాన్ని అనుభవిస్తున్నాను.
నిజమైన శిష్యుడివి నువ్వే నాయనా! గురువు నోటినుండి వచ్చిన ప్రతి పలుకు ఒక మంత్రమే! అయితే దానిని విశ్వాసంతో జపిస్తే అమోఘ ఫలాన్ని ఇస్తుంది.
8

# బాబూజీ తో అనుభవాలు

(గత సంచిక తరువాయి) -వి. లక్ష్మీ నరసమాంబ

## కొత్త ఇల్లు - కొన్న విధం

అబ్బాయి, కోడలు 2014వ సంవత్సరంలో క్రొత్త ఇల్లు కొనుక్కున్నారు. అసలు అదెలా జరిగిందంటే -

నేను ఒకసారి మా పెద్దబ్బాయి దగ్గరకు వెళ్ళి, హైదరాబాద్ తిరిగి వచ్చాను. అప్పటికి ఒక రెండు - మూడు నెలలుగా మూసాపేట వెనుక భాగంలో హైటెక్ సిటీకి వెళ్ళే రోడ్డు మీద వున్న 'విల్లాల' సముదాయంలో ఒక విల్లా కొనాలన్న విషయం తర్జన భర్జనలో వుంది. నేను ఊరులో లేనప్పుడు కొడుకు, కోడలు ఆ విషయమే ఒక నిర్ణయానికి వచ్చి, బిల్డరుకు అడ్వాన్స్ క్రింద 10 లక్షల రూ॥ల చెక్కు వ్రాసి తయారుగా వుంచారు. ఆ ఇంటి ప్రతిపాదన నా ద్వారా రావడం వల్ల, నేను రాగానే ఆ చెక్కును తీసుకెళ్ళి బిల్డర్‌కు ఇమ్మనమన్నారు.

నేను ఆ రోజు ఉదయం ప్రయాణం చేసి రావడం, సాయంకాలం బిల్డరు దగ్గరకు వెళ్ళి చెక్కు ఇచ్చి రావడం జరిగాయి. ప్రయాణం బడలిక వల్ల హైదరాబాద్ ఆశ్రమానికి వెళ్ళి, కొడుకు ఇంటి విషయం నిర్విఘ్నంగా జరగాలని బాబూజీని ప్రార్థించడం జరగలేదు. ఆ విషయం అయితే మనస్సులో పీకుతూనే వుంది.

ఇలా జరిగిన ఒక వారంలో సెన్సెక్స్ అకస్మాత్తుగా పడిపోవడం, మా వాళ్ళు క్యాష్ చేయాలనుకున్న మ్యూచ్వల్ ఫండ్స్ విలువ బాగా పడిపోవడమూ జరిగింది. అంటే వాళ్ళు బిల్డర్‌కు డబ్బు కట్టాలంటే తగినంత పైకం వారి దగ్గర లేదు. అది కూడా ఒక నెలలో జరగాలి. ఈ విషయంలో కొడుకు కోడలు మధన పడసాగారు.

నాకు కూడా ఆందోళన కలిగింది. ఒక నెలలో 30 లక్షలు కట్టవలసి వున్నది. అది కాస్తా మార్కెట్ డౌన్ అయి 20 లక్షలు అయింది. నేను బాబుని తలచుకుని, లెంపలు వేసుకుని, ఆశ్రమానికి వెళ్ళాను. బాబుకి నమస్కరిస్తూ 'బాబూ! తప్పు అయిపోయింది. నీ దర్శనం చేసుకోకుండా అడ్వాన్స్ ఇచ్చి వచ్చాను. నువ్వే ఆ గండం గట్టెక్కించాలి' అని వేడుకున్నాను.

అంతే! ఆ మరునాడు నుండి సెన్సెక్స్ పెరగటం మొదలుపెట్టి, క్రమంగా నెల రోజులలో అనుకున్న స్థానానికి చేరుకుంది. ఆ తరువాత మిగతా డబ్బు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమకూరింది. డబ్బు అనుకున్నట్లు కట్టడం వలన బిల్డర్ కూడా కట్టివున్న ఇల్లును మాకు కేటాయించడం, ఒక్క ఏడాదిలోనే ఇల్లు పూర్తి అయి మా చేతికి రావడం జరిగిపోయింది. ఇలా ఉంటుంది బాబుగారి దయ! బరసత్! బరసత్! సద్గురు కృప! మరొక విషయం - ఇల్లు పూర్తి అయి రిజిస్ట్రేషన్ సమయానికి లెక్కలు అన్నీ వేస్తే బిల్డర్ మన దగ్గర మాట్లాడిన దానికంటే 10 లక్షలు తక్కువ తీసుకున్నట్లు తెలిసింది. ఒకే సమయంలో తీసుకున్న వారందరికీ అతను ఒకే రేటు పుచ్చుకున్నాడట! ఆ విధంగా 10 లక్షలు కలిసివచ్చాయి. గురువు దయ తనను నమ్ముకున్న వారిపైన అలా వర్షిస్తుంది అనడానికి ఇంతకన్న నిదర్శనమేముంది?

- సశేషం

**ఒక విషయమును ధ్యేయంగా చేసుకుని, దాని మీద భిన్నాభిప్రాయాలను భావించాలి. నీవు ఒక విషయాన్ని గురించి ఆలోచించేటప్పుడు, మనసులో మరే ఇతర సంకల్పాలను జేరనివ్వకూడదు. నీవు ఆలోచించే విషయమునందే మనస్సును లగ్నపరచాలి.**

**ఉదాహరణకు నీవు శ్రీ జగద్గురు శంకరాచార్యస్వామి వారి జీవితము, మరియు ప్రబోధనల గురించి ఆలోచిస్తున్నావనుకో! అప్పుడు వారి జన్మస్థానము, బాల్యము, ప్రవర్తన, రూపము, సద్గుణములు, వారి గ్రంథరచనలు, వేదాంత శ్లోకములు, సిద్ధులు, దిగ్విజయము, వారి నాలుగు మఠములు, శిష్యులు, ప్రస్థాన త్రయమునకు వారు వ్రాసిన వ్యాఖ్యానము మొదలగునవి అన్నీ ఒకటి తరువాత మరొకటి వరుసగా భావన చేయాలి. అన్నిటినీ భావించాక మరల మరల వాటినే సింహావలోకనము చేయాలి. దీని తరువాతనే మరొక విషయాన్ని సంకల్పించాలి.**

**ఇట్టి అభ్యాసం చేత నీవు నిర్మాణాత్మకమైన భావనను అభివృద్ధి చేసుకోగలవు. అప్పుడు నీ మానసిక భావనలు తీక్షణములై ప్రతిభావంతము అవుతాయి. ఆ భావనలు నిర్మలంగా, స్పష్టంగా వుంటాయి. సర్వసాధారణంగా ఇటువంటి అభ్యాసము చేయని మానవుల యొక్క మనో భావాలు వక్రములుగా, అస్పష్టంగా వుంటాయి.**

**- శ్రీ శివానంద**

# ఆక్సిజన్

-పాలూరి కాళీప్రసాద్

ఈ రోజుల్లో ఎక్కడ చూసినా, ఎక్కువగా వినిపిస్తున్న పేరు ఆక్సిజన్. ఆక్సిజన్, లేదా ప్రాణవాయువు జీవకోటి అంతటికీ ఎంత ముఖ్యమైనదో చిన్నప్పుడే మనం అందరం చదువుకున్నాం. అయితే కొద్దిగా ఆలోచిస్తే ఈ ప్రాణవాయువుకు, భగవంతునికి చాలా దగ్గర సంబంధం కనిపిస్తుంది.

ఆక్సిజన్ అనే మూలకం యొక్క రెండు పరమాణువులు కలిస్తే, ఒక ఆక్సిజన్ అణువు ఏర్పడుతుంది. ఆ ఆక్సిజన్ మన చుట్టూ వున్న వాతావరణం అంతటా వ్యాపించి వుండి, సర్వ జీవకోటి మనుగడకు ఆధారమై వుంటుంది. అలాగే పరమాత్మ తన రెండు భిన్న రూపాలైన ప్రకృతి పురుషుల రూపంలో సృష్టి అంతటా నిండి వుండి, ఈ సృష్టి మనుగడకు కారణం అవుతున్నాడు.

ఇదే ఆక్సిజన్ పరమాణువులు మూడు కలిసి ఒక అణువుగా ఏర్పడితే అది ఓజోన్ రూపంలో భూ వాతావరణం పైభాగంలో ఒక గొడుగులా ఏర్పడి సూర్యుని నుండి వచ్చే హానికారక కిరణాల నుండి భూమి అంతటిని రక్షిస్తోంది. పరమాత్మ కూడా అలాగే తన మూడు రూపాలైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులుగా ఏర్పడి సృష్టిని నిరంతరంగా నడుపుతూ, కాచి రక్షిస్తూ వున్నారు.

మరి అదే ఆక్సిజన్ ఒక పరమాణువు, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి నీటి రూపాన్ని సంతరించుకుంటుంది. సృష్టి ఏర్పడాలన్నా ఈ నీరే వుండాలి, సృష్టి అంతా లయమైపోయినా చివరికి ఈ నీరే మిగులుతుంది.

నీరు నారాయణ స్వరూపమని శ్రీగురుదేవులు ఎప్పుడూ చెబుతూ వుండేవారు. భూమిపై మూడు వంతులు నీరే, మన శరీరంలోనూ మూడు వంతులు నీరే. అలాగే పురుషోత్తముడైన పరమాత్మ క్షరపురుషుడు (పాంచభౌతికమైన శరీరాలు), అక్షర పురుషుడు (కూటస్థ చైతన్యమైన ఆత్మ)లతో కలిసి ప్రకృతిలోని ప్రతి ప్రాణి యందు నిండి యుండి వాటిని నడిపిస్తున్నాడు.

ఇక ఆక్సిజన్ ఒకే పరమాణువు రూపంలో మనకు ప్రకృతిలో

ఎక్కడా కనబడదు. అలాగే పరమాత్మ ఒక్కడే వున్నప్పుడు నిరాకారుడై, నిర్గుణుడై మనకు అగోచరంగానే వుంటాడు.

ఇక ఇప్పటి ఆక్సిజన్ కొరతను వుటంకిస్తూ కొంతమంది విషయం తెలియనివారు 'ముందు నుంచి చెట్లు పెంచి వుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా!' అని సలహాలు ఇస్తున్నారు. అయితే, ఎన్ని చెట్లు పెంచినా, మన చుట్టూ ఆక్సిజన్‌తో కూడిన ఎంతటి స్వచ్ఛమైన గాలి వున్నా, ఊపిరితిత్తుల సమస్య వున్న వారికి, వ్యాధిగ్రస్థులకు ఆ గాలిలోని ప్రాణ వాయువును నేరుగా పొందే సామర్థ్యం వుండదు. అందుకే వారికి ఆ ప్రాణవాయువును ఏకీకృతం చేసి, వారి సామర్థ్యానికి తగ్గట్టుగా అందించే ఒక యంత్ర పరికరం (ఆక్సిజన్ కాన్సంట్రేటర్) కావలసి వస్తుంది.

అలాగే మన చుట్టూ, మన లోపలా, సర్వే సర్వత్రా వ్యాపించి వున్న పరమాత్మ తత్వాన్ని అందుకోవడానికి భవరోగంతో వున్న మనకు సామర్థ్యం లేదు కాబట్టే ఆ పరమాత్మ తత్వమే ఘనీభవించి, ఒక గురు రూపంలో మన మధ్యకు వచ్చి, ఎవరి సామర్థ్యానికి తగ్గట్టుగా వారికి ఆ పరమాత్మ తత్వాన్ని అందజేస్తారు.

ఇక మన శరీరంలో కూడా పంచ ప్రాణవాయువులు, పంచ ఉపవాయువులు వుండి వివిధ జీవ క్రియలు సక్రమంగా జరగటానికి తోడ్పడుతున్నాయి. భగవద్గీతలో పరమాత్మ తానే స్వయంగా వైశ్వానరుడి రూపంలో అన్ని ప్రాణులలో వుండి ప్రాణ అపాన వాయువుల సహాయంతో ఆహారాన్ని అరిగిస్తున్నానని శెలవిచ్చారు.

నిజానికి పంచభూతాలు, సూర్యచంద్రులు, ఇతర ప్రకృతి అంతా పరమాత్మ స్వరూపమే. అందుకే ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిరంతరం పరోపకారం చేస్తూ వుంటాయి. '**జీవాధారము నీరము, జీవాధారంబు గాలి, చెలగుచునుండున్ కావలసిన నవి యొక్కరి ఈవిని కోరకయె చిక్కునిలలో వేమా!**' అంటారు వేమన.

మరి ఏ ఖర్చూ లేకుండా ఎక్కడపడితే అక్కడ ఉచితంగా లభించే ఈ ప్రకృతి వనరులను మనం ఎంతగా దుర్వినియోగం చేస్తున్నామో ఒక్కసారి ఆలోచించుకోవాలి.

# ఎవరు అస్పృశ్యుడు?

-సుషుమ్నా ప్రసాద

మన భారతీయ సాంప్రదాయంలో హిందూమత పరంగా వ్యావహారిక జీవితంలో కుల విభజన జరిగింది. ఈ సాంప్రదాయం కూడా మధ్యలో వచ్చిన మిథ్యయే. భగవంతుడు అంటే ఎవరు? ఆయన జాతి మత కుల విదూరుడు. అంటే భగవానుడు ఒక జాతికి, ఒక మతానికి, ఒక కులానికి చెందినవాడు కాదు.

జాతిని జన్మించిన దేశాన్ని బట్టి నిర్ణయిస్తారు. మతము అంటే మతిని క్షాళనము చేసేది. అంటే మానసిక పవిత్రతను పొందటానికి అనేక మార్గములను అవలంబిస్తున్నారు. కానీ, అన్ని మతాల అంతిమ లక్ష్యం భగవంతునిలో లయమవటమే. మనస్సును సంస్కరించేదే మతము. కాబట్టి అన్ని మతాల వారినీ తరింపజేసే భగవంతుడు మతాతీతుడు.

పోతే, కులము వారు చేసే వృత్తిని బట్టి నిర్ణయించారు. ఈ కులము సృష్ట్యాది నుండి వచ్చినది కాదు. మానవుడు తన జీవిత మనుగడ కోసం వారి ప్రవృత్తిని బట్టి, సమర్ధతను బట్టి వృత్తిని నిర్ణయించుకున్నాడు. ఆ వృత్తిని బట్టి నాగరికత అభివృద్ధి చెందిన తరువాత వారంతా ఒక సంఘంగా ఏర్పడి కుల నిర్ణయం తీసుకున్నారు. అంటే కులమనేది ఎప్పుడూ ఒకటిగా వుండనవసరం లేదు. వృత్తి మారితే కులం మారవచ్చు. అంటే కులమనేది ఖచ్చితమైనది కాదు.

ఆంగ్లభాషలో చెప్పాలంటే It is flexible, not rigid. కృష్ణ భగవానుడు భగవద్గీత నాల్గవ అధ్యాయం జ్ఞానయోగంలో ఏమని చెప్పారు? **చాతుర్వణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయం** 4/13 తాత్పర్యం - గుణము, కర్మ (ప్రవృత్తి, వృత్తి) అనే విభాగములతో నాలుగు వర్ణాలను నేనే సృజించాను. కర్తృత్వం నాదే అయినా, నిజానికి నన్ను అకర్తగానూ, అవ్యయునిగానూ తెలుసుకో. అంటే భగవంతుడు వర్ణా(కులా)తీతుడు.

పురుష సూక్తములో ఏమని చెప్పారు? **ముఖంకిమస్య కౌబాహూ కావూరూ పాదా వుచ్యేతే। బ్రాహ్మణోస్య ముఖమాసీత్ బాహూరాజన్య కృతః। ఊరూతదస్య యద్వైశ్యః పద్భ్యాగ్ం శూద్రో అజాయత ॥**

తాత్పర్యం - పురుష సూక్తములో పురుషోత్తముడు తన ముఖము నుండి బ్రాహ్మణులు, భుజముల నుండి క్షత్రియులు, ఊరువుల నుండి వైశ్యులు, పాదముల నుండి శూద్రులు సృజింపబడ్డారని తెలియజేశారు.

అంటే ఈ చతుర్విధ విభజనలో ఒకటి శ్రేష్ఠము మరొకటి నీచము అనేది లేదు. చైతన్యముతో కూడిన ఈ శరీరమనే రథము చరించడానికి నలుగురు ఆవశ్యకము.

మేధో సంపత్తికి ప్రతీకగా బ్రాహ్మణులు, బాహు బలానికి, సంరక్షణకు సంకేతంగా క్షత్రియులు, శరీర పోషణకు అవసరమైన వస్తు సామగ్రిని అందజేసే వైశ్యులు ఊరువులుగా, ఈ రథాన్ని నడిపించి గమ్యానికి చేర్చే సమర్థులుగా శూద్రులని చెప్పబడ్డారు.

అంటే ఈ వ్యావహారిక ప్రపంచంలో ఈ శరీరమనే రథము సజావుగా విహరించడానికి నాలుగూ అవసరమే. స్వార్థపూరితమైన మానవ మస్తిష్కము విభిన్నమైన ఉత్తమ కులం, అల్ప కులాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నాలుగు వర్ణాలకు శాస్త్ర తార్కాణమున్నది.

కానీ అయిదవదైన పంచమ కులం కేవలం స్వార్థపూరితమైన మానవ సృజితమనే చెప్పాలి. మనం విసర్జించే మలిన పదార్థములను పారవేసి పరిశుద్ధం చేసుకోవాలి. అలాగే మాంసాహారమునకు కావలసిన పదార్థములకు జంతుహింస కూడా కావాలి. ఈ పారిశుద్ధ్య కార్మికులు, మాంసాహార విక్రయం చేసే మానవాళిని హేయంగా చూస్తాము. వారు చేసే పని మానవాళి మనుగడకు ఎంతో ఉపయుక్తమైనది.

హేయము, నీచము అనేది మనం చేసే వృత్తి వలన కాకుండా ప్రవృత్తి వలన కలుగుతుంది. పంచములు అంటరాని వారని పరిగణించడము అనేది అనేవారి మానసిక రుగ్మతకు తార్కాణము. పంచ అంటే విశాలము, విస్తృతము అనే అర్థమున్నది. అంటే విశాలమైన దృక్పథము, మనసు కలవారని అర్థం. అలాంటి పంచములను అంటరానిజాతి వారని ఎలా పరిగణిస్తాము?

- సశేషం

# మానవ శరీరము

సేకరణ - కె. రాఘవ రాజు

ఈ శరీరం ఎప్పుడూ ఇలాగే వుండేది కాదు. ఇప్పుడు అందంగా, బిగువుగా, ఆకర్షణీయంగా వున్న శరీరం కొంతకాలం గడిచేసరికి సడలిపోతుంది, కృశించిపోతుంది, అందవిహీనమైపోతుంది, చివరికి రాలిపోతుంది. ఈ విషయాన్ని మనం మరువరాదు. ఈ శరీరం నేను కాదు. ఇది కేవలం నేను వాడుకునే పరికరం మాత్రమే అనే విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. నా వాచీని నేను ఎలా జాగ్రత్తగా వాడుకుంటానో, దానిని ఎలా శుభ్రంగా వుంచుకుంటానో, అది చెడిపోతే ఎలా రిపేరు చేయించుకుంటున్నానో, కొత్త పార్టులు అమర్చుకుంటున్నానో అలాగే ఈ శరీరాన్ని కూడా శుభ్రంగా వుంచాలి.

దుస్తులు వేయాలి, పోషించాలి, అందంగా వుంచాలి, ఆరోగ్యంగా వుంచాలి, అవసరమైతే చెడిపోయిన అవయవాలను తొలగించి కొత్త అవయవాలను వేయాలి. అయితే ఒక ముఖ్య విషయాన్ని మాత్రం మరచిపోరాదు. ఇది మనకోసం వాడుకోవలసిన పరికరమనీ, ఒక ముఖ్యమైన పనికోసం వాడుకోవలసిన సాధనమనీ, ఇది శాశ్వతంగా వుండేది కాదనీ కనుక తెలివిగా, జాగ్రత్తగా వినియోగించుకోవాలని జ్ఞాపకం వుంచుకోవాలి.

సత్య శోధనకై, పరమాత్మ ప్రాప్తికై దీనిని వినియోగించాలి. అంతేకాని శరీరాన్ని పోషించడమే మానవ జీవితం యొక్క పవిత్ర కర్తవ్యం కాదు. ఏదైనా ఒక వస్తువును పనికివచ్చినంత కాలం వాడుకుంటాం. పనికిరాక పోతే పారవేస్తాం. అలా పనికిరాక పారవేసే చిత్తుకాగితాలను కాని, ప్లాస్టిక్ వస్తువులను కాని, ఇనుప ముక్కలను కాని, బల్బులను కాని ఎవరో ఒకరు కొంటారు. కానీ మనిషి శరీరాన్ని మాత్రం ఎవరూ కొనరు. ఎదురు డబ్బు ఇచ్చినా కూడా తీసుకోరు.

ఇలాంటి పనికిరాని, మురికిమూట అయిన ఈ శరీరం కోసం బ్రతికి వున్నన్నాళ్ళూ తపించిపోవడం, ఇతరుల నెత్తిన చెయ్యి పెట్టటం, గొంతులు కొయ్యటం, యుద్ధాలు చెయ్యటం, దారుణంగా హత్యలు చెయ్యడం జరుగుతుంటాయి. ప్రాణం పోయిన తరువాత దీనికి పైసా విలువ లేదు. ఇంటిలో ఎవరూ దీని క్షేమాన్ని గురించి పట్టించుకోరు. భార్య కూడా భయపడుతుంది. ఈ కట్టెను మండే కట్టెల మీదకు చేర్చి అడ్డం వదిలించుకుంటారు. మరి ఇట్టి శరీరాన్ని చూసుకుని, దీని కోసం విలువైన జీవితాన్ని వ్యర్థం చేసుకోవడం, మానవ జీవిత పరమార్థాన్ని సాధించడానికి వినియోగించుకోక పోవడం తెలివైన పనేనా?

# కైవల్యోపనిషత్

(గత సంచిక తరువాయి) - రేఖ

శ్రీ మాతాజీ సర్వ బంధముల నుండి విముక్తుడవుతాడు అనే మంత్రంలో **సర్వబంధాత్ ప్రముచ్యతే** అనే వాక్యాన్ని ఇంకొంచెం విపులీకరించి చెప్పారు. బంధాలు, బంధాలు అంటే ఈ దేహాన్ని సంకెళ్ళతో, తాళ్ళతో కట్టే బంధాలు కావు. అవి అయితే మనం విప్పుకుని వచ్చేయ వచ్చునేమో. ఈ బంధాలు అనుభవించేవాడికి తప్ప మరెవరికీ కనబడవు. అనుభవించేవాడు తను బంధనలో వున్నానని గుర్తించాలి కదా. గుర్తించకపోతే, నువ్వు బంధ రహితుడవు కావాలని గురువులు ఎంత చెప్పినా, తన భార్యా బిడ్డలు అంటాడు. వారికేదో చేయాలి, చూసుకోవాలి అంటాడు. అడ్డుకాదు. అది నీ ధర్మం. చెయ్యి కానీ కొంత సమయం విచారణకు కేటాయించు.

ఈ జీవితం అశాశ్వతం. ఎన్నాళ్ళు వుంటుందో తెలియదు. ఈ జీవితం ముగియక మునుపే తనను తాను గుర్తించే స్థితిని పొందాలి. లేకపోతే వట్టి చేతులతో మట్టిపాలు అవుతాడు. ఎంతోమంది వస్తారు పోతారు. అందుకోసం రాలేదు ఈ మానవజన్మ. బంధాలు మనకు వాసన ద్వారా వచ్చేవి అని చెప్పారు.

జాగ్రత్, స్వప్న, సుషుప్తి అవస్థలలోనూ తాను సాక్షి మాత్రంగా ప్రకాశిస్తున్నాడు. దేహాదుల వలన కలిగే పరిమితి భావమే బంధం. ఈ బంధ విముక్తి ఎలా అవుతుందో రాబోయే 18వ మంత్రంలో చెప్పబడుతోంది.

మూడు అవస్థలలోనూ భోగ్యం, భోక్త, భోగ రూపంలో ఏదైతే వున్నదో దాని నుండి నేను విలక్షణుడను, సాక్షిని, చిత్ స్వరూపుడను, సదాశివుడను అని భావించాలి.

భోగ్యం అంటే భోగింపబడేది. భోక్త - సాధారణంగా మనం మన ఇంటికి ఎవరైనా భిక్షను (భోజనం) స్వీకరించడానికి పిలిస్తే వచ్చినవారిని సంబోధించడానికి ఈ పదం వాడతాము. అయితే ఇక్కడ భోక్త అంటే అనుభవించేవాడు అని అర్థం. భోగం అంటే ప్రక్రియ. ఇది త్రిపుటి. ఇంకా బాగా అర్థం అవడం కోసం త్రిపుటలను వివరించారు. ధ్యానం-

ధ్యాత-ధ్యేయం; జ్ఞానం - జ్ఞాత - జ్ఞేయం. ఇప్పుడు మనం జ్ఞానం పొందటానికి వచ్చాము. ఇక్కడ జ్ఞాతలము మనమే. జ్ఞేయం ఉపనిషత్ ఉపాసన. ఇక్కడ మూడు లేవు. ఉన్నది ఒక్కటే. అయితే ఈ త్రిపుటి ఏ అనుభవానికైనా జాగ్రత్, స్వప్న, సుషుప్తి అవస్థలలో కారణమవుతోంది. అయితే తాను వీటన్నిటికి విలక్షణుడను, సాక్షిని అని తన నిజతత్వ స్వరూపాన్ని గుర్తించినవాడు అనుభవ పూర్వకంగా తాను ఆ సదాశివుడు, మంగళ స్వరూపుడు అని తెలుసుకుంటాడు.

జ్ఞానేంద్రియముల ద్వారానే భోక్తకి సుఖదుఃఖాది భోగములు కలుగుతున్నాయి. వాటిని అనుభవిస్తున్నాడు. ఈ జ్ఞానేంద్రియములు ఎప్పుడూ బయట ప్రపంచంలోకి వెళ్ళి అనుభవిద్దామనే ప్రేరేపిస్తాయి. భగవద్గీతలో చెప్పినట్లు **శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవచ। అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే ॥**(15/9). విషయాదుల వెంట పరుగెడతాయి. అలాగే ధ్యానం చేసేటప్పుడు కూడా మనసు పరిపరివిధాల వెళ్ళడానికి ఈ ఇంద్రియాల ద్వారానే ప్రయత్నిస్తుంది.

ధ్యానం అంటే ధీ - బుద్ధి, యానం - ప్రయాణం. అంటే ధ్యానం బుద్ధికి సంబంధించినది. మనస్సును కట్టబెట్టడం నీ వల్ల కాదు అనేవారు శ్రీగురుదేవులు. మనసుకి వెనుక నిర్ణయించే నిశ్చయబుద్ధి వుంటే, మనస్సు ధ్యానంలో ఏకాగ్రత చెందుతుంది. ఈ ధ్యాన ప్రక్రియ ద్వారా విలక్షణుడను 'నేను' (ఆత్మ) బాహ్యమైన దృశ్య ప్రపంచంలో మనకు కలిగిన అనుభవ జ్ఞానమును నిరసించి, నిషేధిస్తున్నాము. అటువంటి మిథ్యా భావాన్ని నిరసించడం కోసమే ధ్యానం సాధన. సాధన ద్వారానే సత్య తత్వమును ప్రతిష్ఠించిన అధికారి అవుతాడు. ఈ విషయాన్ని **సాక్షి, సదాశివః, చిన్మాత్రః** అనే పదముల ద్వారా బ్రహ్మదేవుడు అశ్వలాయన మహర్షికి తెలియజేస్తున్నాడు.

- సశేషం

## పాఠకులకు విజ్ఞప్తి

సమర్థ సద్గురు మాసపత్రికలో ప్రచురితమయ్యే వ్యాసాలను రోజుకు ఒకటి చొప్పున సులువుగా చదువుకొనుటకు టెలిగ్రాం ఛానల్ ప్రారంభించబడినది. ఈ ఛానల్‌లో చేరుటకు మీ చందా నంబరును టెలిగ్రాం యాప్ ద్వారా 83338 08310 కు పంపవలెను.

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

**జులై 2021**

4 ఆది - శ్రీగురుదశమి - సత్సంగం, శ్రీ సద్గురుపాదపూజ

8 గురు - మాస శివరాత్రి

9 శుక్ర - అమావాస్య

16 శుక్ర - దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం.

20 మంగళ - తొలి ఏకాదశి - ఏకాహం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన

24 శని - ఆషాఢ పూర్ణిమ - గురుపూర్ణిమ - సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

**ఆగస్ట్ 2021**

3 మంగళ - శ్రీగురుదశమి - సత్సంగం, శ్రీ సద్గురుపాదపూజ

6 శుక్ర - మాస శివరాత్రి

8 ఆది - అమావాస్య

11 బుధ - శ్రావణ శుద్ధ తదియ - సత్సంగం, శ్రీ సద్గురుపాదపూజ

20 శుక్ర - వరలక్ష్మీ వ్రతం

22 ఆది - శ్రావణ పూర్ణిమ - రాఖీ - శ్రీ సద్గురు పాదపూజ, భక్తసమారాధన

30 సోమ - శ్రీకృష్ణాష్టమి కలశ స్థాపన, శ్రీరాధాకృష్ణ సహస్రనామార్చన, భక్త సమారాధన. రాత్రి 7గం. శ్రీ సద్గురు పాదపూజ.

31 మంగళ - ఉదయం 11గం.లకు సామూహిక శ్రీ రాధాకృష్ణ సహస్ర నామార్చన, భక్త సమారాధన.

## శ్రద్ధాంజలి

శ్రీబాబు చిరకాల భక్తులు శ్రీమతి ఆకెళ్ళ పద్మజ గారు (లాల్‌గారి 3వ కుమార్తె) 16-6-2021 బుధవారం నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 52 సంవత్సరాలు. సద్గురుదేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# శ్రీబాబు దివ్యవాణి

(గత సంచిక తరువాయి) సేకరణ - డా॥ రాఘవేంద్ర పరుచూరి.

శమాదిషట్కసంపత్తి అంటే శమము, దమము, ఉపరతి, తితీక్ష శ్రద్ధ, సమాధానము అనే ఈ ఆరు కలిగివుండటమే. శమము అంటే అంతరేంద్రియ నిగ్రహము కలిగివుండుట. మనస్సు బుద్ధి చిత్తాహంకారా లనేవి అంతరేంద్రియాలు. వాటిని నిగ్రహించుట లేక అదుపులోనుంచుట శమము అనబడును. దమము అనగా ఐదు కర్మేంద్రియాలు ఐదు జ్ఞానేంద్రియాలు అనే పది బాహ్యేంద్రియాలను నిగ్రహించుట. అన్నిటియందు సమభావము కలిగి యుండుట ఉపరతి అగును. తితీక్ష అంటే ఓర్పు. గురువిచ్చిన లక్ష్యమందే మనస్సు ఏకాగ్రత కలిగి వుండుట. శ్రద్ధ అంటే సద్గురుమూర్తి లక్ష్యము నందే శ్రద్ధ కలిగివుండుట. అంటే వారు చెప్పిన మాటయందు, బోధయందు మనస్సును ఏకాగ్రపరచి వారు చూపించిన మార్గము నందే శ్రద్ధగా నడచుట. మనస్సు లక్ష్యమునందే వుంటూ, దానిలో ఎటువంటి సంకోచము లేకుండ వుండుట సందేహరహిత మగుటయే సమాధానము.

ముముక్షత్వము అంటే మోక్షమందు అపేక్ష కలిగి వుండుట. పైన చెప్పిన వివేకము, విరాగము మరియు షట్కసంపత్తి కలిగి వున్నవానికి ముముక్షత్వము తప్పక కలుగును. ఇలా తాను తదనుభవమును పొందాలి. అందుకనే రామాయణంలో శ్రీరామచంద్రుడు అరణ్యవాసానికి బయలుదేరినపుడు సరాసరి అడవిలోకి వెళ్ళిపోయి అక్కడ వుండటంకాని రాక్షసులను చంపటంకాని వెంటనే చేయలేదు. అరణ్యానికి బయలుదేరినపుడు ప్రథమంగా భరద్వాజ మహర్షి ఆశ్రమానికి వెళ్ళి మహర్షిని దర్శించుకొని, తరువాత అగస్త్య ఆశ్రమానికి, అగస్త్యభ్రాత ఆశ్రమానికి వెళ్ళి మహర్షులను దర్శించుకొని అక్కడనుండ సుతీక్ష్ణ మహర్షి ఆశ్రమానికి రావటం జరుగుతుంది. అక్కడ ఆశ్రమంలోనికి నేరుగా వెళ్ళలేదు, గుమ్మం దగ్గరే నుంచున్నారు. లక్ష్మణునికి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకొనే టైము వచ్చింది, అందుకని యిద్దరూ గుమ్మం వద్దే నుంచుని లోనికి చూస్తున్నారు.

-సశేషం

# కక్కయ్య

- మురళి

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఒక రోజు శిష్యుడు సిద్ధయ్యకు షట్చక్ర విధానం గురించి చెబుతుండగా గోడ చాటు నుంచి కక్కయ్య అనే వ్యక్తి బాగా విని 'దేవుడు ఎక్కడో వున్నాడనుకున్నాను. నావంటి అమాయకుడు ఎక్కడైనా వుంటాడా! ఇంటికి వెళ్ళి నా భార్య గర్భాన్ని చీల్చి, బ్రహ్మంగారు చెప్పినట్లు దేవతాదర్శనం చేసి ముక్తిని పొందుతాను' అని ఆలోచించి, వెంటనే ఇంటికి వెళ్ళి నిద్రపోతున్న తన భార్య పొట్ట చీల్చి చూశాడు.

అక్కడ బ్రహ్మంగారు చెప్పినట్లు చక్రములుగాని, దేవతలుగాని కనబడలేదు. నిష్కారణంగా తన భార్యను చంపుకున్నానని ఏడవటం మొదలు పెట్టాడు. కాషాయ వస్త్రాలు ధరించి, ఉదర పోషణార్థం ప్రజలను మోసగిస్తున్న సన్యాసుల మాట విని, పండంటి ఇల్లాలిని తుద ముట్టించాను, ఇప్పుడు నాకు దిక్కెవరు? పైగా స్త్రీ హత్యాపాతకమునకు ఒడి గట్టాను అని దుఃఖిస్తూ బ్రహ్మంగారు వున్న చోటుకి వెళ్ళాడు. అక్కడ బ్రహ్మంగారు సిద్ధయ్యకు చెబుతున్న ప్రతి విషయమునకు 'అది అంతా అసత్యము' అని గోడచాటు నుండి చెప్పడం మొదలు పెట్టాడు.

బ్రహ్మంగారు తను చెబుతున్న ప్రతి విషయానికి అసత్యమని గోడచాటు నుండి ఎవరో బదులు చెబుతున్నారని గ్రహించి, 'ఓయీ! ఎవరు నువ్వు? గోడ చాటు నుండి అంతా అసత్యం అని చెబుతున్నావు' అని అనగానే, కక్కయ్య స్వామి ఎదుటకు వచ్చి, 'స్వామీ! మీరు సిద్ధయ్యకు చెబుతున్న విషయాన్ని తలుపుచాటుగా  విని, నా భార్యను నిష్కారణంగా చంపుకున్నాను' అన్నాడు.

'ఓయీ! నేను నీ భార్యను చంపమని చెప్పలేదే! ఇటువంటి అపవాదు నా నెత్తిన వెయ్యకు. ఏమి జరిగిందో చెప్పు' అన్నారు స్వామి.

కక్కయ్య 'మీరు సకల దేవతలు మన గర్భమునందే వున్నారని సిద్ధయ్యకు చెబుతుండగా ఈ గోడ చాటు నుండి నేను విన్నాను. వెంటనే ఇంటికి వెళ్ళి నిద్రిస్తున్న నా భార్య గర్భము చీల్చి చూడగా, ఏ దేవతలూ కనిపించలేదు సరికదా, నా భార్యను నిష్కారణంగా చంపుకున్నాను. సిద్ధయ్యకు చెబుతున్న మాటలు విని మోసపోయాను. సన్యాసుల

మాటలు నమ్మరాదు' అని విలపించసాగాడు.

బ్రహ్మంగారు కక్కయ్యను 'నీకు దేవతలను చూడవలెనని దృఢమైన కోర్కె వుంటే, నీ భార్య శరీరం ఎక్కడ వున్నదో చూపిస్తే, దేవతలను తప్పక నీకు చూపించగలను' అని చెప్పి కక్కయ్యతో కలసి అతని ఇంటికి వెళ్ళారు.

సిద్ధయ్యను, కక్కయ్యను తన దగ్గర కూర్చోబెట్టుకుని, షట్చక్రముల గురించి సవివరంగా తెలియజెప్పి, ఇంకా ఇలా చెప్పనారంభించారు..... 'శ్రద్ధగా చూడండి 1. ఇది మూలాధార చక్రము. ఇందులోని నాలుగు దళముల మధ్య వినాయకుడిని చూడండి. 2. ఇది స్వాధిష్ఠాన చక్రము. దీనిలో ఆరుదళములు మధ్య వున్న బ్రహ్మదేవుని చూడవచ్చు. 3. పది దళములతో వెలుగుచున్న మణిపూరక చక్రమునందు విష్ణుమూర్తి విలసిల్లుతున్నాడు. 4. పన్నెండు దళములు కలిగిన అనాహత చక్రము మధ్య ఆ రుద్రుడు కనిపిస్తున్నాడు. 5. పదహారు దళములతో వున్న విశుద్ధ చక్రము మధ్య జీవుని దర్శించండి. 6. భ్రూమధ్యము నందు రెండు దళములతో ఆజ్ఞాచక్రము. అది దాటితే అదే సహస్రారము! వేయి దళముల మధ్య ప్రకాశిస్తున్న శ్రీ గురుమూర్తి స్వరూపమును దర్శించండి' అని చెప్పి సర్వదేవతలను వారిద్దరికి చూపించారు.

వారిద్దరూ సర్వదేవతలనూ దర్శించి నిశ్చేష్టులై వుండిపోయారు. కొంతసేపటికి తెప్పరిల్లి స్వామివారికి సాష్టాంగ నమస్కారం చేసి, 'స్వామీ! దేవతల దర్శనం చేయించి, నాకు సంశయం పోగొట్టారు. నా జీవితం ధన్యం అయింది. కానీ నా భార్యను చంపిన పాపము నన్ను వెంటాడుతోంది' అని పలికాడు కక్కయ్య.

బ్రహ్మంగారు తన కమండంలోని నీరు తీసి కక్కయ్య భార్యపై జల్లి, మంత్రించిన విభూతి ఆమె నుదుట పెట్టారు. కక్కయ్య భార్య ఎప్పటివలె అయింది. కాని లేవలేదు. అంతట కక్కయ్య 'స్వామీ! తమరు మంత్ర జలము ప్రోక్షించినా కూడా నా భార్య బ్రతకలేదు. ఇంక బ్రతికే ఆశ లేదు' అని విచారిస్తున్నాడు.

అప్పుడు బ్రహ్మంగారు 'కక్కయ్యా! నీ భార్య చనిపోలేదు. ఆమె మహాపతివ్రత. నీ స్పర్శవలన గాని ఆమెకు స్పృహ రాదు. ఆమెను మెల్లగా స్పృశించు' అనగానే, కక్కయ్య తన భార్యను మెల్లగా తట్టి లేపాడు. ఆమె

కనులు నులుపుకుంటూ లేచి నిలబడింది.

కక్కయ్య భార్య ఎదురుగా నిలబడి వున్న కాషాయ వస్త్రధారులను చూసి, వారెవరో మహానుభావులని తలచి, వారికి సాష్టాంగ ప్రణామములు చేసి, అనేక విధాలుగా స్తుతించింది.

స్వామి అనుగ్రహించి 'తల్లీ! నీవు మహాసాధ్వివి! కులము కంటే గుణము ప్రధానమైనది. నీవు సచ్చరితవు, మహా పతివ్రతవు. నీ భర్త మహాభక్తుడు. అందుకే మేము మీ యింటికి వచ్చాము. మీకు ఎట్టి ఆపదలు కలుగవు. మీరిద్దరూ నిత్యమూ హరినామ స్మరణ చేసుకుంటూ సుఖంగా వుండండి!' అని ఆశీర్వదించి సిద్ధయ్యతో కలసి తమ నివాసమునకు తిరిగి వెళ్ళారు.

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**జులై 2021**

4 ఆది - శ్రీగురుదశమి - ఉదయం 11గం. శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

20 మంగళ - తొలిఏకాదశి - సా॥5-30గం. సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన

24 శని - (ఆషాఢ) గురు పూర్ణిమ - సా॥5-30గం. సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన

**ఆగస్ట్ 2021**

3 మంగళ - శ్రీగురుదశమి - సాయంత్రం 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

22 ఆది - శ్రావణ పూర్ణిమ, రాఖీ -ఉదయం 11గం. శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

30 సోమ - శ్రీకృష్ణాష్టమి - సా. 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

# సమర్థ సద్గురు నాథుని దివ్య చరిత్ర

## శ్రీహరిరావు గారితో శ్రీబాబు

- కీ.శే. విజయేశ్వరానంద ప్రసాద్

త్రేతాయుగంలో కూడ శ్రీరామావతార కాలంలో మానవాకృతి ధరించి శ్రీమన్నారాయణుడే రాబోతున్నాడని ఎందరో మహర్షులు ఎన్నో వందల సంవత్సరాలు తపస్సు చేసి ఆ ప్రభువు రాకకై ఎదురు చూశారు. రాముడవతరించాక, ఆ మహర్షులు ఇక్ష్వాకు కులగురువైన వశిష్టుని ఆశ్రయించి, ఎలాగైనా ఆ రామతారక పరబ్రహ్మమును తమ ఆశ్రమ వాటికకు తీసుకొని వచ్చి తమకు దర్శనం యిప్పించ వలసినదిగా ప్రార్థించారు. వశిష్ట మహర్షి అలాగేనని ప్రభువును ఆశ్రమ వాటికకు తీసుకుని వెళ్ళారు. ఆ దివ్య మంగళ మూర్తిని దర్శిస్తూనే మునులందరూ ఆనంద పరవశులై నాట్యం చేస్తూ పరుగు పరుగున వచ్చి ప్రభువు చరణారవిందాలను ఆనంద బాష్పాలతో అభిషేకించుకున్నారు. గాఢంగా కౌగలించుకుని ముద్దులతో నింపేస్తున్నారు. పాపం! అమాయకుడైన రాముడు వశిష్టుని చూసి 'గురుదేవా! నన్నిక్కడికి ఎందుకు తీసుకు వచ్చారు? వీళ్ళంతా యిలా చేస్తున్నారేమిటి?' అని అడిగాడు. అప్పటికే వశిష్టుడు కూడా నిగ్రహించుకోలేని పారవశ్యంతో రాముణ్ణి ఆపాదమస్తకము నిమురుతున్నాడు.



వశిష్టుడు "రామా! నీవు మానవాకారంలో ఉన్న పరబ్రహ్మమని మాకందరికీ తెలుసు. నీవు నామ రూప గుణ రహితుడవు. ఆద్యంత రహితుడవు. అయినా లోక కళ్యాణార్థం సమస్త కళ్యాణ గుణాభి రాముడవై, పురుషులను కూడా మోహింపజేసే సుందర రూపం ధరించి నీవు వస్తావని, నా తండ్రి బ్రహ్మదేవుడు ముందే చెప్పాడు. అంతే కాదు, ఆ యిక్ష్వాకు కుల గురువుగా నా జన్మను నీ దర్శనంతో సార్థకం చేసుకోమని చెప్పాడు. అందుకని ఎన్నో వేల యేళ్ళ తపస్సుతో జీర్ణించి పోయిన నా యీ దేహాన్ని యిక చాలించవలెనని నా తండ్రిగారి

అనుమతిని అడగటానికి వెళ్ళిన నేను, నీ అవతార పర్యంతము నా ఆయువుకు ఫుల్‌స్టాప్ పెట్ట వద్దని, కామా పెట్టి పొడిగించమని ప్రార్థించాను. ఈ నీ సగుణ రూపం దర్శించి, నీ దర్శనంతో మా యుగయుగాల తపస్సును సఫలం చేసుకోవాలని మేమందరం యిలా వచ్చాము" అని వశిష్టుడు చెప్పాడు.

మునులందరూ అంజలి బద్ధులై "రామా! నిన్ను గాఢ పరిష్వంగంలో బంధించి నిలుపుకుని, ఆ బంధనలోనే సర్వ బంధ విముక్తిని పొందాలని మా యేకైక వాంఛ. మా కందరికి ఆ మహద్భాగ్యాన్ని ప్రసాదించ"మని వేడుకున్నారు.

మందహాస వదనుడై రాముడు వారందరితో "మహాత్ములారా! నేనీ అవతారంలో మీ కోరికను నెరవేర్చే అవకాశం లేదు. ద్వాపర యుగంలో కృష్ణావతారం ధరించి, యదువంశంలో నేను మళ్ళీ అవతరించవలసి ఉన్నది. ఆ సమయంలో మీరందరూ గోపికలుగా జన్మించి మీ వాంఛను సఫలం చేసుకోగలరు" అని వరం అనుగ్రహించాడు.

దీనిని బట్టి గోపికలంటే ఎవరో, వారు శ్రీకృష్ణునితో కలిసి సలిపిన రాసలీలలకు, పొందిన ఆనందానికి అర్థమేమిటో గ్రహించ వచ్చును. గోపికలు కారణ జన్ములు గాని, కామ జన్ములు కారు. కనుకనే వారు తనువుతోను, మనస్సుతోను, వాక్కుతోను త్రికరణ శుద్ధిగా గోపాలునితో ఏకత్వాన్ని పొంది పరమ పవిత్రులైనారు.

'ఏమంటారు రాజుగారూ? మీ సందేహం నివృత్తి అయిందా?' అని రాజుగారిని అడిగారు. రాజుగారు నిలబడి నమస్కరించి "నా సందేహం పూర్తిగా తొలగిపోయింది బాబూ!" అన్నారు. (రాజుగారు ఆ రోజు ఉదయమే, శ్రీహరిగారితోను, తారకంగారితోను గోపికా, కృష్ణుల రాసలీలా రహస్యమును గురించి చర్చించారు. అందుకని శ్రీ బాబు రాజుగారిని అలా అడిగారు).

18-2-1966: శుక్రవారం మహాశివరాత్రి ముంజవరపుకొట్టులో జరిగింది.

-సశేషం

(గత సంచిక తరువాయి)



## విష్ణు కథలు

-రమణ ప్రసాద్

# బోధల బావా

బోధల ఆనంద పారవశ్యంలో భగవంతుని కీర్తించుచుండగా పండరి యాత్ర చేయు బాటసారులు “మాకు ఆకలిగావున్నది, నాలుగు కంకులను ఇచ్చి మా ఆకలి తీర్చండి అనగా, తన భార్య ఇచ్చిన ఆన గుర్తుకు వచ్చి కంకులను తాను స్పృశించక “మీకు కావలసిన కంకులను మీరు తీసుకుపొండి” అని చెప్పగా దారిన వచ్చేపోయేవారు యధేచ్ఛగా కంకులు కోసుకుపోయారు. జొన్న చేనంతా శూన్యమైంది.



ఇది గమనించిన ఆ ఊరివారు ఇతడు పరమోదారుడు. ఇట్టివాని కుటుంబాన్ని పండరినాధుడే రక్షించాలి అని మాటాలడుకుంటుంటే విని అతని పుత్రుడైన యామాజీ వచ్చి దుఃఖిస్తూ వుండగా బోధల “వత్సా! బాధపడకు, పరులకు ఇవ్వక, తాను తినక దాచిపెడితే ఆ ద్రవ్యం అడవిలో తేనెవలె పరులపాలు అవుతుంది. తాను జీవిస్తూ దీనజనులను ఆదుకుంటే దానికే భగవంతుడు ఆనందిస్తాడు” అని ఓదార్చాడు. యామాజీ ఇది విని సంతోషించి, ఈ వృత్తాంతాన్ని తన తల్లికి చెప్పగా ఆమె కూడా సంతోషించింది.

ఇంతలో దొరతనంవారు పన్నుల వసూలుకి వచ్చారు. ఆ ఊరివారు “ముందుగా బోధల కట్టవలసిన పన్ను కట్టించుకొండి, ఆ తరువాత మేము ఇస్తాము” అని చెప్పగా వారు బోధల ఇంటికి వచ్చి నీవు చెల్లించాల్సిన పన్నును ఇప్పుడే కట్టమని నిర్భంధం చేశారు. బోధల తనవద్ద 3 వరహాలు ఉన్నాయి. తక్కిన 4

వరహాలు ఆ ఊరిలో మహా ధనవంతురాలైన నాగాబాయిని అప్పుగా ఇవ్వమని అడిగాడు. ఆమె "రేపు ఇస్తాను" అని చెప్పి పంపింది. ఆ ఊరిలోని దుండగులు, ఆమెతో "నిరుపేదలకు నీవు ధనం ఇస్తే అది తిరిగిరాదు" అని చెప్పి "నువ్వు బోధలకు అప్పుగా ఇస్తే అది తిరిగిరాదు. ఆ తరువాత నీ ఇష్టం" అని బెదిరించారు. మరునాడు బోధల ఆమె దగ్గరకు వెళితే "నాకు రావలసిన బాకీ వసూలు కాలేదు, నీకు ధనం అప్పుగా ఈయలేను" అని చెప్పింది.

బోధలకు ఏంచేయాలో తోచక వీరాళా గ్రామంలోని వర్తకుని అప్పు అడగాలని నిర్ణయించుకుని భగవంతుని కీర్తించుకొంటూ వెళుతున్నాడు. బోధల గ్రామంలో దుండగులు బోధల పలాయనమవుతున్నాడని అల్లరి చేశారు. రాజభటులు పన్ను చెల్లించనంతవరకు ఇల్లు విడిచి రాకూడదని ఇంటివారిని నిర్బందించారు.

అప్పుడు పండరినాధుడు ఆవూరి తలారి రూపం ధరించి అధికార స్థానానికి వెళ్ళి బోధలబావా చెల్లించవలసిన ఏడు వరహాలను చెల్లించి రసీదు తీసుకువచ్చి అతని వాకిలి కాపలా కాస్తున్న రాజభటులకు ఇవ్వగా వారు ఆ రసీదు తీసుకొని వెళ్ళిపోయారు.

బోధల ఆశ్చర్యపడి భార్యా, పుత్రులను చూచి "మీకు ధనం ఎలా సమకూరింది?" అని అడిగాడు. "మీరు వీరాళా గ్రామానికి వెళ్ళాక మమ్మల్ని బయటకురాకూడదు అని రాజభటులు నిర్బందించారు. తలారివాడు వచ్చి రసీదు ఇస్తే మీరే పంపారు అనుకొన్నాము" అని అన్నారు. బోధల "తలారిని పిలచి అడిగితే నాకేమి తెలియదు" అన్నాడు.

-సశేషం

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - PALURI SIVA RAMA KALI PRASAD